



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 217 | ది. 2-11-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ఈదుపురంలో దీపం వెలుగులు..

- ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ ప్రారంభించిన ముఖ్యమంత్రి
- ఇచ్ఛాపురంలో ఘన స్వాగతం పలికిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు
- దీపం పథకం లబ్ధిదారు శాంతమ్మ ఇంట్లో టీ తయారుచేసిన సీఎం







**శ్రీకాకుళం/ ఇచ్ఛాపురం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం మూడు 12.45 నిమిషాలకు హెలికాప్టర్లో ఆయన ఈదుపురం చేరుకున్నారు. అక్కడ సుమారు అరగంట పైన సీనియర్ నాయకులతో సమీక్ష చేశారు. అనంతరం రోడ్డు మార్గం గుండా కిలోమీటర్ దూరంలో ఉన్న ఈదుపురం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ గ్యాస్ సిలిండర్ల వాహనాలకు జెండా ఊపి, కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దీపం పథకం లబ్ధిదారురాలైన అంబటి శాంతమ్మ గృహానికి చేరుకుని, ఆమెకు తొలి సిలిండర్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆమెకు కుశల ప్రశ్నలు వేసి, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ పాలనపై అభిప్రాయాన్ని తీసుకున్నారు. శాంతమ్మ ఇంట్లో స్వయంగా ఆయనే టీ తయారు చేసి వారితో టి తాగుతూ మాట్లాడారు. ఆయన చేతుల తోనే గ్యాస్ వెలిగించి, గిన్నె పెట్టి పాలను అందులో కాచి, టీ పొడి, పంచదార వేసి, గరిటతో కలియతిప్పి స్వయంగా చంద్రబాబు టీ తయారు చేయడంతో ఆ ఇంటి వారు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు. ప్రభుత్వం ఏర్పడిన 143 రోజులుగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ఆయన పలువురి నుంచి అభిప్రాయాన్ని తీసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి ఒంటరి మహిళ లబ్ధిదారు రాలైన బలిజేపల్లి జానకి గృహానికి చేరుకొని ఆమెకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.4 వెలను స్వయంగా తన చేతుల మీదగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడారు. జానకి కుటుంబ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఒంటరి మహిళ పింఛన్ వల్ల తన లాంటి లక్షలాదిమందికి ఎంతో మేలు జరుగుతున్నట్లు జానకి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి తన ఇంటికి రావడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి కష్టం కలిగినా తాను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటారని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..** దీపం పథకం ప్రారంభోత్సవంలో భాగంగా అంతకు మునుపు ఈదుపురం హెలిప్యాడ్ వద్దకు. షెడ్యూల్ ప్రకారమే 12.45 సమయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అధికార యంత్రాంగం ఘనంగా స్వాగత ఏర్పాట్లను చేసింది. ఈ దఫా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన చంద్రబాబుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్, జల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్టీవో ఎం కృష్ణమూర్తి, శాసనసభ్యులు కూన రవికుమార్, గౌతు శిరీష, ఎన్.ఈశ్వరరావు, పలువురు కూటమి నాయకులు పూల బొకేలను ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్ వద్ద కాసేపు నాయకులు అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు.

# రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ

- దేవాదాయ ఆస్తులను కాపాడేందుకు వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలో కార్యాచరణ చేపట్టే యోచన
- సుమారు 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం, ఆక్రమణ
- ఐ.ఎస్.జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆస్తులకు రక్షణ
- దేవాదాయ శాఖ కమిషనర్, ఏలూరు జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం






**ఏలూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు, ధర్మ సత్రాలకు ఉన్న ఆస్తులను రక్షించే బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఆస్తి రికార్డునీ పరిశీలించి, సదరు ఆస్తుల పరిరక్షణకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సుమారుగా 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం కావడమో, ఆక్రమణకు గురి కావడమో జరిగిందని తెలుస్తోందన్నారు. అన్యాక్రాంతమైనవీ, ఆక్రమణల్లో ఉన్నవీ గుర్తించి జాబితా సిద్ధం చేసి, చట్టప్రకారం వాటిని కాపాడాలని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలోనే దేవాదాయ శాఖ ఆస్తులను కాపాడేందుకు ఒక కార్యాచరణ చేపట్టే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా ఐ.ఎస్.జగన్నాథపురంలో దీపం 2 పథకం ప్రారంభానికి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు, ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో జరుగుతున్న సుదర్శన నరసింహ ధన్వంతరి గరుడ ఆంజనేయ సుబ్రమణ్య అనంత హోమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కొమ్మి శివప్రతాప్, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిలతో సమావేశమయ్యారు.

**కొండ తవ్వకానికి అనుమతులు ఉన్నాయా?**

ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ అధికారులతో మాట్లాడుతూ ఐ.ఎస్.జగన్నాథపురంలోని ఆలయానికి 50 ఎకరాల వరకూ భూములు ఉన్నాయి... వాటి రక్షణకు ఏ చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఉన్న కొండ తవ్వకాలు చేపట్టడంపై వివరణ అడిగారు. ఇక్కడ తవ్వకాలు చేసిన గ్రావెల్ ఏ విధంగా వినియోగించారు, తవ్వకానికి అనుమతులు ఉన్నాయా, ఉంటే నిర్దేశించిన ప్రాంతంలోనే తవ్వకాలు చేశారా? పరిధులు దాటి తవ్వారా అనేది విచారించాలని ఆదేశించారు. అటవీ, దేవాదాయ భూముల్లో కూడా ఏమైనా తవ్వకాలు చేపట్టారా అనేది కూడా పరిశీలన చేయాలని... ఇందుకోసం సంబంధిత శాఖలన్నీ కలసి విచారణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణపై దృష్టిపెట్టాలని, ఆక్రమణలో ఉన్నవెన్ని, అన్యాక్రాంతమైనవి ఎన్ని అనే వివరాలు తెలియచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు.

**సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థినులకు రక్షణ**

కూటమి ప్రభుత్వం విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది. ఆడ బిడ్డలను ఇబ్బందిపెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దనీ, సామాజిక మాధ్యమాల్లోనూ, చదువుకొనే చోట, పని ప్రదేశాల్లో వారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలనీ శ్రీ పవన్ కల్యాణ్ గారు అధికారులకు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు పటిష్టమైన రక్షణ చర్యలు కల్పించాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బాధ్యత తీసుకొని రక్షణ ఏర్పాట్లపై సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే విధంగా హాస్టళ్లలో బాత్రూమ్స్ లేక ఆడ బిడ్డలు ఇబ్బందిపడుతున్నారని, వాటి నిర్మాణంపై దృష్టిపెట్టాలి అని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల శాసన సభ్యులు పాల్గొన్నారు.

# 'స్కిల్స్ వర్సిటీ'కి ముందడుగు

- 17 కోర్సులు.. ఏటా 20 వేల మందికి శిక్షణ
- నవంబర్ 8న పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు
- వర్సిటీ మూడేళ్ల నిర్వహణకు రూ.312 కోట్లు అవసరం
- కోర్సుల ఫీజుల రూపంలో సమకూరనున్న రూ.170 కోట్లు

**హైదరాబాద్, నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాల నిర్మాణాలకు మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఈ క్యాంపస్‌ను నిర్మించేందుకు అంగీకరించింది. అంతేకాదు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇందుకు రూ.200 కోట్ల భూరి విరాళాన్ని కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. నవంబర్ 8న అకాడమిక్, పరిపాలన, ల్యాబొరేటరీ, గ్రంథాలయం, పార్కింగ్, ఫుడ్‌కోర్టు, 700 మంది కూర్చొనే సామర్థ్యం గల ఆడిటోరియం, భద్రతా సిబ్బంది వసతి గృహాలు, క్రీడా మైదానాల పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే టీఎస్ఐఐసీ, జిల్లా రెవెన్యూ యంత్రాంగాలు ఆయా భూములను సేకరించి, చదును చేసి వర్సిటీకి అప్పగించాయి.

**17 కోర్సులు.. ఏటా 20 వేల మందికి శిక్షణ**

కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సర్వే నంబర్ 112లోని 57 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్ల అంచనా వ్యయంతో 'యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ' నిర్మాణానికి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వర్సిటీలో ఫార్మా, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, రిటైల్, ఈ కామర్స్, లాజిస్టిక్, ప్యాకింగ్, హార్డ్‌వేర్, ఎలక్ట్రీషిన్ వంటి 17 రంగాల్లో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్, మూడేళ్ల డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్ ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ కోర్సులను అందించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు, పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ కోర్సులను నిర్వహించనున్నారు. ఏటా 20 వేల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 'యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ బిల్లు%-%2024'ను కూడా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. గవర్నర్/ సీఎం ఈ వర్సిటీకి చాన్స్‌లర్‌గా వ్యవహరించనున్నారు. వీసీ సహా 15 మందితో పాలకమండలి ఉంటుంది. ఇందులో ఏడుగురు సభ్యులు పరిశ్రమలకు చెందిన వారే ఉంటారు. వర్సిటీ మూడేళ్ల నిర్వహణకు రూ.312 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. రూ.170 కోట్లు కేవలం కోర్సుల ఫీజుల రూపంలో సమకూరనున్నాయి.

# ప్రజల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ బాధ్యత

- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రజల సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బును పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. పేదల కళ్లలో ఆనందం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కంటే ముందుగా స్థానికంగా ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మంత్రి దుర్గేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఈఆర్సీ నూతన చైర్మన్‌గా జస్టిస్ నాగార్జున



**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి(ఈఆర్సీ) నూతన చైర్మన్‌గా జస్టిస్ దేవరాజు నాగార్జున నియమితులయ్యారు. ఆ యనను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వనపర్తి జిల్లాకు చెం దిన నాగార్జున..ప్రాథమిక విద్యాభ్యాసం అదే జిల్లాలో కొనసాగించారు. డిగ్రీ ఆర్ఎల్‌డీ కాలేజీలో, గుల్బర్గాలోని ఎస్ఎస్ఎల్ కాలేజీలో లా, ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తిచేయగా, అమెరికాలోనూ పలు న్యాయకోర్సులు అభ్యసించారు. 1986లో న్యాయవాదిగా, 1991 మే1న జూనియర్ సివి ల్ జడ్జిగా ఎంపికయ్యా రు. 2004లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. 2019లో కామారెడ్డి జిల్లా జడ్జిగా విధులు నిర్వహించారు. 2022లో హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. 2023లో మద్రాస్ హైకోర్టుకు బ దిలీ అయ్యి అక్కడే విరమణ పొందారు.

# పూర్తి స్థాయిలో రైల్వే విద్యుదీకరణ

- డీజిల్ ఇంజన్ల స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజన్లు
- తెలంగాణలో 100 శాతం రైల్వే మార్గాల విద్యుదీకరణకు ఏర్పాట్లు
- ఇకనుంచి లైన్ నిర్మాణంతోపాటే విద్యుదీకరణ పనులు
- మనోహరాబాద్ - కొత్తపల్లి గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో శ్రీకారం
- టెండర్ల ప్రక్రియ పూర్తి..2,3 నెలల్లో పనులు

**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రైళ్లకు డీజిల్ ఇంజన్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైల్వేను పూర్తిస్థాయిలో విద్యుదీకరించి ఇక ఎలక్ట్రిక్ ఇంజన్లనే వాడాలన్న రైల్వే శాఖ నిర్ణయానికి తగ్గట్టుగా ఏర్పాట్లు వేగిరమయ్యాయి. ఇంతకాలం కొత్త లైన్ల నిర్మాణాన్ని ముందు చేపట్టి, భవిష్యత్తులో కుదిరినప్పుడు ఆ మార్గాన్ని విద్యుదీకరించేవారు. ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి చెప్పి, కొత్త లైన్ల పనులు జరుగుతున్న సమయంలోనే సమాంతరంగా ఎలక్ట్రిఫికేషన్ పనులను కూడా నిర్వహించాలని ఇటీవల రైల్వే శాఖ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్నే ఇప్పుడు అమలులోకి తెస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ (పూర్తి కొత్త) లైన్ పనుల్లో దీనిని అమలు చేయనున్నారు. దీనిలో భాగమైన మనోహరాబాద్ (మేడ్చల్ సమీపం), కొత్తపల్లి (కరీంనగర్ శివారు) ప్రాజెక్టు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అటు ట్రాక్ పనులు నిర్వహిస్తూనే సమాంతరంగా విద్యుత్తు లైన్ కూడా ఏర్పాటు చేసే పని ప్రారంభించనున్నారు. మామూలుగా అయితే కనీసం ఓ దశాబ్దం తర్వాత జరగాల్సిన పనులు తాజా నిర్ణయం ప్రకారం ఇప్పుడే జరగనున్నాయి. ఈ మార్గంలో సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట వరకు ప్రస్తుతం రైళ్లు నడుస్తున్నాయి. 76.65 కి.మీ. ఉన్న ఈ మార్గాన్ని ముందు విద్యుదీకరించాలని నిర్ణయించారు. ఇటీవలే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు మరో రెండుమూడు నెలల్లో పనులు చేపట్టాలని తాజాగా నిర్ణయించారు.

**తెలంగాణలో జరగాల్సింది 94 కి.మీ. మాత్రమే..** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 6,609 కి.మీ. మేర రైలు మార్గాలున్నాయి. వీటిల్లో 6,150 కి.మీ. మేర విద్యుదీకరణ పూర్తయింది. ఇందులో తెలంగాణ పరిధిలోని 2,015 రూట్ కి.మీ.లలో ట్రాక్ ఉండగా ఇప్పటికే 1,921 రూట్ కి.మీ. మేర విద్యుదీకరణ పూర్తయింది.

# చంద్రన్న బీమా... ఉలుకు లేదు.. పలుకులేదు

- ఏడు నెలలుగా వెబ్ సైట్ కు తాళం నో క్లెయిమ్ పిరియడ్ ఎన్నాళ్లో ?




**విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నిరుపేదల కోసం రూపొందించిన వైఎస్ఆర్ బీమా పథకం ఆగిపోయింది. నూతన ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచినా ఇంత వరకు కొత్త బీమా పథకం జాడ లేదు. వైఎస్ఆర్ బీమా పథకం పేరు మాత్రం చంద్రన్న బీమా పథకంగా మారింది. ప్రభుత్వం ఆదేశాలు జనాన్ని పలకరించాయి. . విధివిధానాలను మాత్రం రూపొందించలేదు. ప్రభుత్వ వెబ్ సైట్ లో చంద్రన్న బీమా ఉలకటం లేదు. పలకటం లేదు. ఏకంగా తలుపులు మూసుకొంది. ఎన్నికల ప్రకటనతో వైఎస్ఆర్ బీమా పథకం ఆగిపోయింది. ఈ పథకం ఆగి ఏడు నెలలు కావొస్తోంది అది ఈ వెబ్ సైట్ కు అప్పుడు వేసిన తాళం ఇప్పటికీ తెరుచుకోవటం లేదు. గ్రామ సచివాలయాలకు చేరిన బీమా క్లెయిమ్ దరఖాస్తులు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఎన్నికల ఫలితాల తరువాత జూన్ నెల వరకూ వచ్చిన బీమా క్లెయిమ్ దరఖాస్తులను అప్ లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులన్నీ వైఎస్ఆర్ బీమా క్లెయిమ్ దరఖాస్తులుగానే సచివాలయ సిబ్బంది పరిగణించారు. వీటిని అప్ లోడ్ చేస్తుండగా.. నో క్లెయిమ్ అప్ లోడ్ అంటూ మెసేజీ వచ్చింది. అంతే ఆ బీమా దరఖాస్తులను అప్ లోడ్ ప్రక్రియ ఆగిపోయింది. భాదిత కుటుంబాలు మాత్రం గ్రామ సచివాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాయి.

**పేదోళ్ల ఇళ్లల్లో గంపెడాశలు..** దారిద్ర్యరేఖకు దిగువన కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా పథకాన్ని జగన్ సర్కార్ ప్రవేశపెట్టింది. ఈ పథకంలో 1.90 కోట్ల కుటుంబాలకు భరోసా లభించింది. కుటుంబ పెద్ద సహజంగా మరణించినా.. ప్రమాదవశాత్తు చనిపోయినా బీమా పరిహారం అందేలా వైఎస్సార్ బీమా పథకాన్ని తీర్చిదిద్దారు. ఇందుకు పేద ప్రజలకు ప్రభుత్వమే బీమా చెల్లించింది. 18 నుంచి 50 ఏళ్ల వ్యక్తి సహజంగా మరణిస్తే.. ఆ కుటుంబానికి రూ. లక్ష పరిహారం చెల్లిస్తారు. 18 నుంచి 70 ఏళ్ల వృద్ధులు ప్రమాదంలో మరణించినా, అంగవైలక్యం సంభవించినా రూ. 5 లక్షల వరకు పరిహారం లభిస్తుంది. బీమా క్లెయిమ్ మొత్తం బ్యాంక్ అకౌంట్లలో నేరుగా జమ అవుతుంది. బీమా క్లెయిమ్ చేసిన 15 రోజుల్లోగా డబ్బులు వస్తాయి. లబ్ధిదారుడి కుటుంబానికి తక్షణ ఉపశమనం కింద రూ.10 వేలు ఆర్థిక సాయం కూడా అందిస్తారు. పేదలు, అసంఘటిత కార్మిక కుటుంబాలపై భారం పడకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం బీమా ప్రీమియం ఖర్చును భరిస్తుంది. ఏటా రూ.583 కోట్లు బీమా ప్రీమియంను ప్రభుత్వం భరించింది. ఈ బీమా పథకంలో చేరిన ప్రతి కుటుంబ సభ్యుడికి ఒక గుర్తింపు కార్డు ఇచ్చారు. ఇందులో ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్య, పాలసీ నెంబర్ ఉంటాయి. గ్రామ, వార్డు సచివాలయాలకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను ఈ స్కీమ్‌లో నమోదు చేశారు. ఈ పథకంలో లబ్ధిదారుడి భార్య, 21 ఏళ్ల కుమారుడు, పెళ్లి కాని కుమార్తె, వితంతువు కుమార్తె, ఆమె పిల్లలు, తల్లిదండ్రులను నామినేట్ చేసుకోవచ్చు.

**ఊరింతలే ఊరింతలు..** 18 నుంచి 50 ఏళ్ల లోపు కుటుంబ సభ్యులు సహజంగా మరణిస్తే రూ. రెండు లక్షలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 నుంచి 70 ఏళ్ల లోపు సభ్యులు ప్రమాదవశాత్తును మరణిస్తే రూ.5 లక్షల పరిహారాన్ని రూ.10లక్షలకు పెంచుతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## వార్తాప్రభ - పంచాంగం

**2-11-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పాడ్యమి 08:22 వరకు
నక్షత్రం : విశాఖ 05:58 వరకు
వర్జ్యం : 09:41 నుండి 11:27 వరకు
దుర్ముహూర్తం : 06:05 నుండి 07.36 వరకు
రాహుకాలం : 09.07 నుండి 10:33 వరకు
మంచి సమయం : 08.16 నుండి 10.02వరకు
సూర్యోదయం : 6:15 కి
సూర్యాస్తమయం : 5:44 కి

### కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్ గడువు మరోసారి పొడిగింపు?

**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను నియమించింది. దీనిపై వంద రోజుల్లో విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకు అనుగుణంగా జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కొనసాగిస్తున్నారు. కాగా మొదటి వంద రోజుల గడువు జూన్ నెలాఖరుతో పూర్తయింది.

# అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలు

● లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి ● ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్





**విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలుకు చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని పటమటలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దీపావళి కానుకగా మహిళల సేవల్లో దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించి, లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారని.. ఈ క్రమంలోనే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పథకాన్ని ప్రారంభించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి దాదాపు 4.96 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని.. వీరు పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, ఆధార్ నంబర్, రైస్ కార్డు ఉండాలని, ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి కాలానికి ఒక్కో సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలుంటే 1967 టోల్‌ఫ్రీ నంబరకు ఫోన్ చేయొచ్చని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు.

**కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో సూపర్-6లో భాగంగా వరుసగా పథకాలను అమలుచేస్తున్నట్లు విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. దీపం-2 పథకం కింద గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేసేందుకు, ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము జమవుతుందన్నారు. దీపం-2 పథకం అమలుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,684 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గౌరవ ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించడం జరుగుతోందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా అమల్లోకి రానుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం (దీపం-2) అమలు విధానాన్ని విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య లబ్ధిదారులకు వివరించారు.

**పెన్షన్ల పంపిణీలో భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులు:** దీపం-2 పథకం ప్రారంభోత్సవం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.. డీఆర్‌డీఏ అధికారులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ భరోసా కింద జిల్లాలో 2,31,961 పెన్షనర్లకు రూ. 97.93 కోట్ల మేర పంపిణీకి సంబంధించిన కార్యక్రమం శుక్రవారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభం కాగా.. జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ముమ్మినేని ప్రసాద్, సీహెచ్ ఉషారాణి, హెచ్‌పీ గ్యాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి బాలు,అనాధల మధ్య ఖుషి అగర్వాల్ దీపావళి సంబరాలు





**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** తన తండ్రి వినోద్ అగర్వాల్ ఆశయాలకు అనుగుణంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రముఖ వ్యాపారవేత్త వినోద్ అగర్వాల్ కుమార్తె ఖుషి అగర్వాల్ అన్నారు. దీపావళి పండుగ పురస్కరించుకొని ఆమె వీధి బాలలు,దివ్యాంగులు, అనాథలు మధ్య జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని ప్రముఖ వ్యాపారవేత్త వినోద్ అగర్వాల్ కుమార్తె ఖుషి అగర్వాల్ అన్నారు. కాకినాడలోని మహర్షి బులుసు సాంబమూర్తి కేంద్రం,సాంబమూర్తి నగర్ లో ప్రభుత్వ అంధుల ఆశ్రమం,50 బిల్డింగ్ సెంటర్లో గల పరివర్తన (వీధి బాలల సంరక్షణ కేంద్రం),ఉమా మనో వికాస కేంద్రంలోని పిల్లలకు స్వీట్లు పంచి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు,దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖుషి అగర్వాల్ మాట్లాడుతూ చిన్నారుల మధ్య దీపావళి జరుపుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు.ప్రతి ఏటా ఈ విధంగా ఈ చిన్నారులను కలవడంతో వారితో సంభాషించడంతో మరింత సేవా భావాన్ని పెంచిందని,తండ్రి వినోద్ అగర్వాల్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిత్యం పాల్గొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ సరళ ఫుడ్స్ ఉద్యోగి రావు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల సోమన్న "కాంతి కిరణాలు" పుస్తకావిష్కరణ





**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన "కాంతి కిరణాలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం వాల్మీకి సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్ లో పద్మశ్రీ డా.కొలుకలూరి ఇనాక్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,ప్రఖ్యాత పద్య నాటక కళాకారులు గుమ్మడి గోపాలకృష్ణ,విశ్రాంత దూరదర్శన్ డైరెక్టర్ ఓలేటి పార్వతీశం,విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి డా. వి.డి. రాజగోపాల్, విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ.ఎల్. కృష్ణారెడ్డి,కళారత్న బిక్కి కృష్ణ విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఘనంగా జరిగింది.అనతి కాల వ్యవధిలో 58పుస్తకాలు వ్రాసి ముద్రించిన గద్వాల సోమన్న ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ తులాభారం(సత్యభామ అలకసీను)నాటకం సాంబశివారెడ్డి, రత్నశ్రీ లచే ప్రదర్శింపబడింది. కార్యక్రమంలో అతిరతిమహారథులు, ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు, సాహితీమిత్రులు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి





**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పట్టణం లో నవ్య భారత్ గ్యాస్ కంపెనీ దగ్గర దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. అర్హులైన వారి ఇంటికెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించి ఉచిత సిలిండర్ బిగించి అయన పొయ్యి వెలిగించారు. సూపర్ సిక్స్ లో ఉన్న ప్రతి హామీని నెరవేరుస్తాం రాష్ట్ర ప్రజలందరూ ఒక మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని కేపీ అన్నారు. అప్పుడు దీపం 1.0, ఇప్పుడు దీపం 2.0 నాడు తన తల్లి కట్టెల పొయ్యితో పడుతున్న కష్టం చూసి రాష్ట్రంలో ఏ తల్లీ కూడా ఇబ్బంది పడకూడదని దీపం పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ ఉండేలా దీపం 1.0ని జూలై 9 1999న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. 25 ఏళ్ళ తరువాత ఆయన సంకల్పం నెరవేరి ప్రతి ఇంట్లో గ్యాస్ ఉంది. గ్యాస్ ధరలు అధికంగా ఉండటంతో పేద ప్రజలకు ఊరటనిచ్చేలా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ దీపం-2 పథకాన్ని నేటి నుంచి ప్రారంభిస్తున్నారు, చంద్రబాబు గారు. ఎన్నేళ్ళు అయినా ఆయన సంకల్పం కాలానికి తగ్గట్టు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని అన్నారుఈ కార్యక్రమం లో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మున్సిపల్ మాజీ ఇంచార్జ్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్ ( హన్ను ) పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య జనసేననియోజకవర్గం ఇంచార్జి పంచకర్ల సురేష్ బాబు ఒడుగు తులసీరావు కునపరెడ్డి వీరబాబు శీరం ప్రసాద్ మున్సిపల్ ప్రతిపక్ష నాయకురాలు మట్టా నాగ పావని తహశీల్దార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న పెనుమల్లి పాలకేంద్రం భవనం






**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి పాలఉత్పత్తి దారుల సహకార సంఘ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుంది. చివరి దశ పనులు తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి. గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం పరిధిలోని ఈ సంఘం భవనం సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో రూపుదిద్దుకుంటుంది.టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు 3.50 లక్షలు కేటాయించారు. గ్రామ ప్రముఖులు దివంగత అర్జా రామారావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు ఈ భవన నిర్మాణం కోసం అందజేశారు. అలాగే మరో 50 వేల రూపాయలను జిల్లా మిల్క్ యూనియన్ అందించింది. మిగిలిన మొత్తాన్ని సొసైటీ భరించనుంది. పెనుమల్లి తో పాటు నేలకొండపల్లి చిన్న పుల్లపాడు ఎస్ వి పల్లి గ్రామాలకు చెందిన రైతులుకు ఇది ఉపయోగ పడనుంది. సంగం అధ్యక్షునిగా యూనియన్ జిల్లా డైరెక్టర్ అర్జా వెంకట నగేష్ వ్యవహరిస్తున్నారు. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఇతర ప్రముఖులతో తో పాటు రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర బాబు బందరు పార్లమెంట్ సభ్యులు బాలసౌరి ని కూడా ప్రారంభోత్సవానికి రప్పించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు అర్జా నగేష్ తెలిపారు.

## సూపర్ సిక్స్ అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మహిళను మహాశక్తిగా మార్చే సూపర్ సిక్స్ హామీల అమలుపై కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం అవనిగడ్డలోని విజయకృష్ణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో దీపం-2 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాశక్తి పథకంలో భాగమైన ఏడాదికి మూడు సిలిండర్ల గ్యాస్ ఉచితంగా ఇస్తామన్న మాట నిలబెట్టుకుంటూ పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లకు నియోజకవర్గ పేదల తరపున ధన్యవాదములు తెలిపారు. పేదవారికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఇంత ఖర్చైనా భరించేందుకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వంటింట్లో కట్టెల పొయ్యి కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న శ్వాస కోస ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు గమనించి 1999లో దీపం పథకం ప్రవేశపెట్టి పేద మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన చంద్రబాబు నేడు పేదలపై వంటగ్యాస్ భారం తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్ల ఉచిత గ్యాస్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం తమ ప్రభుత్వం రూ.2,684 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో దాదాపు నాలుగు లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలుపై వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినప్పటికీ తమ ప్రభుత్వం ఒక్కో హామీని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజాభిమానాన్ని మరింతగా పెంపొందించుకుంటుందని తెలిపారు.గ్రామీణ వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, తదితరులు ప్రసంగించారు.పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ లు నిరసన

● సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ కి వినతి



**కృత్తివెన్ను,నవంబర్ 1 (వార్తాప్రభ)** :బంటుమిల్లి మండల లోని శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించరు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొమ్మలపాటి రవి మాట్లాడుతూ గతంలో కార్పొరేట్ సంస్థలు నాయి బ్రాహ్మణ వృత్తి అయినటువంటి షాపులను పెట్టారని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపగా ఆ షాపులు తొలగించడం జరిగిందని తెలియజేశారు. జనరల్ గా కొన్ని రకాల వ్యాపార వృత్తులు ఉన్నాయని వాటిపై ఎటువంటి అభ్యంతరం లేదని కానీ కులపరమైన కొన్ని వృత్తులు వారు మాత్రమే చేసుకోవాలని ఆయన తెలియజేశారు. వీటిలో ఒకటైనటువంటి నాయి బ్రాహ్మణ వృత్తి ఆ కులానికి చెందిన మేమే చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈరోజు బంటుమిల్లిలో అధర కులాల వారు నూతనముగా ఏర్పాటు చేయబోయే నాయి బ్రాహ్మణ సెలూన్ షాపు ఎదుట నిరసన తెలియజేశారు. తదుపరి బంటుమిల్లి మండల రెవెన్యూ ఆఫీసు వద్ద నిరసన తెలియజేసి బంటుమిల్లి ఎమ్మార్వో వి.వి. భరత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ముత్యాలపల్లి వెంకటశివరామ్ ,యూనియన్ మాజీ అధ్యక్షులు పొదిలి వెంకన్న మాట్లాడుతూ ఆధార్ కులాల వారు ఈ వృత్తిలోకి రావడంతో నాయి బ్రాహ్మణులకు జీవనోపాధి పోయిందని సరైన ఉపాధి లేక వారి కుటుంబాలునడిరోడ్డుపై పడ్డావని తెలియజేశారు. ప్రభుత్వం దీనిపై ఒక జీవో విడుదల చేయవలసిందిగా వారు కోరారు. మరియు బంటుమిల్లిలో ఏర్పాటు చేసే షాపు తొలగించకపోతే నియోజకవర్గాల వారీగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు అధ్యక్షులు మాటూరి సురేంద్ర కుమార్ దేవరపల్లి శ్రీను మేడూరి శివ సాయి, యమ్. దుర్గారావు డి. వెంకటేశ్వరరావు నవీన్ హరి శేషు కే సాయి బాలాజీ తుమ్మిడి శివ కే. కోటి తదితర యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు - డాక్టర్ కొల్లూరి చిన్నా



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 71 వ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే మనకి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడంతో పాటు భారతదేశంలో వివిధ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని డా. కొల్లూరి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ కార్యదర్శి జవాజి నాగు తదితరులు పాల్గొన్నారు.



చెన్నై మహానగరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ నూకాసాని బాలాజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన చిత్రం

-విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ మాధురి పరిశీలించారు. తొలుత మండల రెవెన్యూ కార్యాలయంలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గ్రామాల పరిధిలోనే ఉచిత ఇసుక విధానం జీవో అమలవుతుందని ట్రాక్టర్ల ద్వారా గృహ నిర్మాణ యజమానులు ఇసుక తెచ్చుకోవాలని ఇసుక నిల్వలు అమ్మకాల కొరకు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి వస్తుంది కానీ మేరువామట్టి అనుమతులు లేకపోవడం ఇబ్బందిగా ఉన్నదని ఇంటి నిర్మాణాలకు ప్రప్రథమంగా మేరువా మట్టి అవసరం ఉన్నదని అడుగగా తమ వద్దకు అనేకమంది వస్తున్నారని అందరి సహాయ సహకారాలతో మేరువా మట్టి విషయమై అందరికీ ఆమోదయోగ్యమైన ఒక నిర్ణయం అతి త్వరలో రానున్నది అన్నారు.గుంటూరు కృష్ణ ఎన్టీఆర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దరఖాస్తులు ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను వీఆర్వో ద్వారా వెరిఫై చేయటం జరుగుతుందన్నారు. తర్వాత ఆర్డీవో మరియు జెసి స్థాయిలో పరిశీల జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, కలగర ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న అయ్యప్ప భక్తులు



**ఆగిరిపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కార్తీకమాసం తొలి శుక్రవారం పురస్కరించుకొని అయ్యప్ప మండల దీక్ష చేపట్టిన మాలదారులు కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారుల శరణు ఘోషతో స్థానిక వరాహ పుష్కరిణి (మెట్ల కోనేరు) సమీపంలో వేంచేసి యున్న కనకదుర్గమ్మ ఆలయంలో జై దుర్గమ్మ జై జై దుర్గమ్మ, జై భవాని జై జై భవాని, స్వామియే శరణమయ్యప్ప అంటూ నక్కన బోయిన శ్రీమన్నారాయణ, వాకా సక్కేశ్వరరావు, పామర్తి నరసింహారావు, పల్లగాని రాంబాబు గురు స్వామిల నేతృత్వంలో అయ్యప్ప మాలదారులు శరణాలు పలికారు.

# "రక్షక తాండవరూపుడు"....!!

● డెకాయిట్ల డిక్కీ పగలగొట్టే చర్యలు, శిక్షలు
● లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కోసం సైన్యంగా మారిన సీపీ ● 24/7, 365 డేస్ పదాలు అసూయపడే విధంగా డ్యూటీ ● బాస్ బరిలో దిగితే అదేదో... బాషింగాలే ● అవార్డులు, రివార్డులు బాధ్ మే
● అక్రమ దందాలు, మోసగాళ్లను అణిచివేసుడు పెహలే సత్యాన్ని, ధర్మాన్ని కాపాడుతున్న పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ● నరకాసురవధ (దీపావళి)ని పోలిన ప్రత్యేక కథనం





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**నరకాసుర వధ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి తెలుసు అని అనడంలో అతిశయోక్తి లేదు. శ్రీకృష్ణుడు నరకాసురుణ్ణి సంహరించిన రోజును నరక చతుర్దశి అని కూడా పిలుస్తారు. చీకటిని పారద్రోలే శక్తిగా, సత్యం, ధర్మం గెలుపుని సూచించే రోజు అని అమ్మమ్మలు, నానమ్మలు , తాతయ్యలు, పెద్దలు, పూజారులు, ప్రవక్తలు చెబుతూ ఉంటారు. అంత గొప్ప చరిత్ర కలిగిన నరకాసురవధ కథనాలు వింటున్నాం, సినిమాలలో సీరియళ్లలో చూస్తున్నాం. అయితే అచ్చంగా అలాంటిదే రామగుండంలో కూడా ప్రజలు చూస్తున్నటువంటి కథనం దీపావళి పర్వదినం సందర్భంగా వార్తాప్రభ దినపత్రిక ద్వారా మీ అందరికీ తెలియజేస్తున్నాం.....ప్రస్తుత రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాస్ విధి నిర్వహణ తీరును ఒకసారి పరిశీలిద్దాం....రక్షక తాండవరూపుడు"రక్షక తాండవరూపుడిగా" రామగుండం పోలీస్ బాస్ ప్రజల నోళ్ళలో నానుతున్నారు, బాధితుల హృదయాల్లో నిలుస్తున్నారు. కమిషనరేట్ ప్రాంతంలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల జిల్లాల పరిధిలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కోసం అతని ఒక సైన్యంగా మారి రక్షక వలయం నిర్మించి ప్రజా భద్రతను పర్యవేక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గస్తీ కాస్తున్నారు.

**డ్యూటీ కమిట్ మెంట్** 24/7, 365 డేస్ పదాలు అసూయపడి విధంగా తాను డ్యూటీ నిర్వహిస్తారంటే విధుల పట్ల ఆ సారు కమిట్మెంట్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

**పోలీసు శాఖలోని విభాగాలు** 1. క్రైమ్ వింగ్ 2. లా అండ్ ఆర్డర్ వింగ్ 3. ట్రాఫిక్ వింగ్ 4. ఇన్వెస్టిగేషన్ వింగ్ 5. పెట్రోల్ వింగ్ 6. ఎమర్జెన్సీ రెస్పాన్స్ వింగ్ 7. టాస్క్ ఫోర్స్ 8.సైబర్ క్రైమ్ 9 స్పెషల్ బ్రాంచ్10 షీ టీం తదితర విభాగాల అధికారులను, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ క్రైమ్ శాతాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. అంతేకాకుండా క్రైమ్ జరిగిన చోట తనదైన శైలిలో దర్యాప్తు చేసి వెరీ షార్ట్ టైంలో నేరస్తులను పట్టుకుని ఊచలు లెక్కింపచేస్తున్నారు.

**సరిహద్దు రాష్ట్రాల కమ్యూనికేషన్**మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల వద్ద మావోయిస్టులతో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష, సమావేశాలు నిర్వహిస్తూ.... అవసరమైన సమయంలో హెలికాప్టర్ ద్వారా గస్తీ కాస్తు సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తున్నారు.

**ఎన్నికల నేపథ్యం** ఎన్నికల వేళ సిపి శ్రమకు తగిన ఫలితంగా ఒక్కటంటే ఒక్కటి కూడా సమస్య తలెత్తలేదు అంటే సార్ ఆలోచన విధానం, అధికారులను అప్రమత్తం చేసిన విధానం, సిబ్బంది పనితీరును మెరుగుపరిచిన విధానం ఇక చెప్పనక్కర్లేదు.

**లైంగిక వేధింపులు**మహిళల, చిన్నారుల వేధింపులపై నిత్యం షీ టీం ద్వారా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ సెక్సువల్ హరాచ్మెంట్స్ గణనీయంగా తగ్గించడంలో సిపి పాత్ర ప్రశంసనీయమని ఎన్నో సందర్భాల్లో, ఎన్నో కార్యక్రమాల్లో, మరి ఎన్నో వేదికలపై మహిళల మాటల్లో స్వయంగా విన్నాం.

**సమాజ సేవా కార్యక్రమాలు** సమాజ సేవా కార్యక్రమాలు అయిన రక్తదాన శిబిరాలు, క్రీడా సామాగ్రి పంపిణీ, రేషన్ సామాన్లు అందజేత, అన్నదాన కార్యక్రమాలు చేస్తూ కుల, మత, జాతి, వర్గ బేధాలు లేకుండా అందరిని ఒకేలా చూస్తూ సమన్యాయం చేస్తున్న సర్కార్ సార్ శభాష్ అని చప్పట్లతో అభినందిస్తున్నారు.

**టీనేజ్ కుర్రాళ్ళు** టీనేజ్ కుర్రాళ్ళు గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న విషయంపై....గంజాయి అమ్మకదారులపై ప్రతిరోజు, ప్రతి నిమిషం, ప్రతి చోటా నిఘానేత్రంతో పట్టుకుని జైలుకు తరలించి గాంజా రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతూ వినియోగదారులను సత్ప్రవర్తనతో సన్మార్గంలో నడిపిస్తున్న సీపీ శ్రీనివాస్ సారు మరో రెండేళ్ల వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ "బిగ్ బాస్"గా విధులు నిర్వహించాలని విభిన్న వర్గాల వారు కోరుతున్నారు.

**సత్యం, ధర్మం**సత్యాన్ని, ధర్మాన్ని కాపాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ బాస్ సీపీ సారు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.

**"ఫైనల్"గా...!!**బాస్ బరిలో దిగితే అదేదో భాషింగాలే. సినిమాలో హీరో విలన్లకు డైలాగ్ చెప్పినట్టుగా... ఇక్కడ సిపి సార్ సైతం ఒకసారి కమిట్ అయితే అక్రమ దందాలు, అక్రమ దారులకు, డెకాయిట్లకు మూడినట్లే...



# 30 యేండ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్నా!!

● కండువా మార్చకుండా, లైన్ దాటకుండా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నా ● టిడిపి, టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను ప్రజా క్షేత్రంలో ఎండగట్టా ● "కటుకు" కష్టం పార్టీ గుర్తించాలే, హై కమాండ్ అవకాశం ఇవ్వాలే ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశీస్సులు నాకే ● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటుకు ధనుంజయ



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**30 యేండ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్నా అని తెలిపారు రామగుండం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటుకు ధనుంజయ. ఈ మేరకు శుక్రవారం మీడియాతో.... రుడా చైర్మన్ పదవిని ఆశిస్తూ తన రాజకీయ జీవితపు వివరాలను వెల్లడించారు. 1995లో కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశానికి చేస్తున్న సేవలకు ఆకర్షితుడిని అయి కాంగ్రెస్ సభ్యత్వం తీసుకొని పార్టీ కండువా కప్పుకొని సామాన్య కార్యకర్తగా రాజకీయ అరంగేట్రం చేసినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు కండువా మార్చకుండా, లైన్ దాటకుండా పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్నా అని అన్నారు. యూత్ కాంగ్రెస్ రామగుండం టౌన్ అధ్యక్షులుగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శిగా వివిధ పదవులను పార్టీకి నమ్మిన బంటుగా నిర్వర్తించానని అన్నారు. నాటి టిడిపి, టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాను అని తెలిపారు. ధర్నాలు, రాస్తారోకోలు, వంటావార్పు, దిష్టిబొమ్మ దహనం, వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. శాసనసభ, పార్లమెంట్, సంస్థాగత ఎన్నికలలో అలుపెరుగని కృషిచేసి ప్రచార కార్యక్రమాలలో పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయంలో తాను సైతం ప్రధాన భూమిక పాత్ర పోషించినాను అని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో ఎమ్.ఎస్. రాజ్ ఠాకూర్ గెలుపు కోసం చేసిన కృషి పార్టీ నాయకులకు, పార్టీ హై కమాండుకు, పార్టీ కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు తెలుసునని అన్నారు. ఎన్నో సందర్భాల్లో లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం సైతం గడిపానని, కుటుంబానికి సైతం దూరంగా గడపాల్సిన రోజులు ఎదుర్కొన్నానని తన రాజకీయ జీవితాన్ని తెలుపుతూ బాధను వ్యక్తం చేశారు. "కటుకు" కష్టం పార్టీ గుర్తించాలే, హై కమాండ్ అవకాశం ఇవ్వాలే, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశీస్సులు ఉండాలే అని విజ్ఞప్తి చేశారు. బిఏ డిగ్రీ, డిప్లమా చేసిన విద్యావంతుడిగా రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవికి తాను పూర్తి అర్హుడునని, అవకాశం ఇస్తే వినమ్రతతో కూడిన ఆలోచన విధానాలను అమలు పరచడానికి విశిష్ట కృషి చేస్తానని విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై మార్గదర్శకాలు!!

● అత్యంత పకడ్బందీగా ఖచ్చితమైన సర్వే చేయాలి
● ఎన్యుమరేటర్లకు సర్వే సామాగ్రి పంపిణీ
● స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిఎం కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాలులో ఎన్యుమరేటర్లకు సర్వే సామాగ్రి పంపిణీ చేశారు అదనపు కలెక్టర్. ఈ సందర్భంగా ఆమె వారికి పలు సూచనలు చేశారు. అత్యంత పకడ్బందీగా ఖచ్చితమైన సర్వే చేయాలి అని తెలిపారు. డిజిటల్ ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా అప్లికేషన్ ఎలా పూర్తి చేయాలో వివరించారు. ఒక్క రోజులో 10 కుటుంబాలకు తగ్గకుండా వివరాలు సేకరించాలని, సర్వే ప్రక్రియలో రోజువారి పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గంటలకు లోపు ప్రణాళిక శాఖకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సీఈవోలు, ఆర్పీలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 14 లక్షలు విలువైన డ్రగ్స్ పట్టివేత




**శేరిలింగంపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది.గుల్మోహర్ పార్క్ లోని ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పార్టీకి ప్లాన్ చేశారు నిందితులు..రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకుని నగరానికి వచ్చిన వ్యక్తి తెలిసిన వారి ఇంటి వద్ద ఫ్రెష్ అప్ అయి విజయవాడకు వెళ్దామనుకున్నా క్రమంలో చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం జలోర్ జిల్లా బగోడ తాలుకాకు చెందిన కృష్ణారామ్ (28) ఓ బ్యాగ్ తీసుకుని గురువారం రాత్రి నగరానికి వచ్చాడు.అటు నుండి చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గుల్మోహర్ కాలనీలో ఉంటూ స్టీల్ వ్యాపారం చేస్తున్న తన గ్రామానికి చెందిన రూపారామ్ ఇంటికి వచ్చాడు.ఫ్రెష్ అప్ అయి వెళ్లిపోతానని చెప్పాడు. ఇంట్లో కూడా ఎవరూ లేకపోవడంతో రాజస్థాన్ నుండి వచ్చిన కృష్ణారామ్ ఉండేందుకు అనుమతి ఇచ్చాడు.అయితే అతను తీసుకువచ్చిన బ్యాగ్,అతని వ్యవహార శైలి,ఇటు నుండి విజయవాడ వెళ్తున్నట్లు అతను చెప్పిన తీరుపై అనుమానం వచ్చిన రూపారామ్ అతను బాత్రూంకు వెళ్లగానే దాన్ని తనిఖీ చేశాడు.అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించిన రూపారామ్ వెంటనే చందానగర్ పోలీసులకు,నార్కోటిక్ డ్రగ్స్ అధికారులకు సమాచారం అందించాడు.హుటాహుటిన గుల్మోహర్ కాలనీలోని రూపారామ్ ఇంటికి చేరుకున్న పోలీసులు నిందితుడు కృష్ణారామ్ ను అదుపులోకి తీసుకుని అతను తెచ్చిన బ్యాగు లో నుండి 155 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు చందానగర్ పోలీసులు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ)**:మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ కి చెందిన నాగమ్మ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) ద్వారా మంజూరైన 1,50,000 /- ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,కాశినాథ్ యాదవ్,సైదేశ్వర్ రావు,రాజేష్,కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పసి హృదయాల మనసు గెలుచుకున్న "మనాలి"!!

**అనాధ పిల్లలతో దీపావళి సంబరాలు**
**టపాసులు పేల్చి... మిఠాయి పంచిన మాతృమూర్తి ప్రేమ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**పసి హృదయాల మనసు గెలుచు కున్నరు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం దీపావళి పర్వదినం సందర్భంగా గోదావరిఖని విట్టల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాధ ఆశ్రమంలో చిన్నారులతో కలిసి దీపావళి సంబరాలను జరుపుకున్నారు మనాలి. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయి పంచిపెట్టి టపాసులు కాల్చారు.




అభం శుభం తెలియని చిన్నారులకు దైవం పంపిన మాతృమూర్తిగా మనాలి పంచిన ప్రేమను, ఆప్యాయతను ఆస్వాదించిన చిన్నారులు ఆనందంతో పరవశించిపోయారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# రామగుండం జనరల్ ఆసుపత్రిలో క్షేత్రస్థాయి వైద్య సేవలు!!

**అక్టోబర్ నెలలో రికార్డు స్థాయిలో 216 డెలివరీలు**
**రూపాయి ఖర్చు లేకుండా గర్భిణీలను కంటికి రెప్పలా కాపాడే ప్రభుత్వ వైద్యులు**
**రామగుండం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి గైనకాలజీ విభాగం**




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం జనరల్ ఆసుపత్రిలో క్షేత్రస్థాయి వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నట్లు శుక్రవారం గైనకాలజీ విభాగం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ నెలలో రికార్డు స్థాయిలో 216 డెలివరీలు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. నెలకి 400 డెలివరీ ఆపరేషన్లు చేసే పూర్తిస్థాయి సిబ్బంది, వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలు రామగుండం జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా గర్భిణీలను కంటికి రెప్పలా కాపాడే ప్రభుత్వ వైద్యుల సేవలను బాలింతలు, బాలింత కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సందర్భంగా కొనియాడారు.

# ఎమ్మెల్యే ఆర్డర్.... అధికారుల పరిశీలన!!

**త్వరితగతిన కాలువ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే ఆర్డర్ వేశారు.... అధికారుల బృందం పరిశీలన చేశారు. వివరాల్లోకి వెళితే రామగుండం నగర పాలక సంస్థ 31వ డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఆనుకొని ఉన్న నాలా రెండు రోజుల క్రితం పూర్తిగా కృంగి పోయినది. ఆనుకొని ఉన్న సిసి రోడ్డు సైతం పూర్తిగా డ్యామేజ్ అయినది. ఈ నేపథ్యంలో నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించడానికి వెళ్లిన నగరపాలక సంస్థ జేసిబి సైతం ప్రమాదవశాత్తు నాళాలో పడిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కార్పొరేషన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.సీ. శివానంద్, ఈఈ రామన్, డిఈ హనుమాన్ నాయక్ ఆ ప్రాంతాన్ని సర్వే చేశారు. సంఘటనకు, సమస్యకు సంబంధించిన సర్వే రిపోర్టును ఫోనులో మాట్లాడి తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరితగతిన కాలువ, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఈ సందర్భంగా అధికారుల వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్ ఉన్నారు.

# టెలికం అడ్వైజడ్ బోర్డు సభ్యులుగా బుచ్చిరెడ్డి.

● **నియామక పత్రాలు అందజేసిన పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ):**టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బుచ్చి రెడ్డి కి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ బీజేపీ ఇతర నాయకుల సమక్షంలో శుక్రవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ విలువైన సూచనలతో టెలికాం శాఖను పటిష్ఠం చేస్తూ,వృద్ధి చెందాలని ఆకాంక్షించారు,బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి,నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు, బాధ్యతను అప్పగించడం చాలా సంతోషంగా ఉందని,నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామిరెడ్డి,జితేందర్, వరప్రసాద్,శాంతి భూషణ్ రెడ్డి, సీతారామరాజు,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**: దీపావళి పండుగ సందర్భంగా ఆనంద్ బాగ్ సాయిబాబా దేవాలయం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎడిటోరియల్

## ఊహించిందే జరిగింది.. ఢిల్లీని వణికించిన దీపావళి

దేశ రాజధాని ఢిల్లీని ఏటా వాయుకాలుష్యం ఇబ్బంది పెడుతూనే ఉంది. ఏటా అక్కడి ప్రజలు శ్వాషకోస సంబంధిత వ్యాధుల బారిన పడుతూనే ఉన్నారు. వాయుకాలుష్యం వల్ల బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. అంతెందుకు... సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సైతం ఇటీవల ఢిల్లీలోని వాయు కాలుష్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వాయుకాలుష్యంగా వల్ల తన మార్నింగ్ వాక్ మానుకున్నట్లుగా వెల్లడించారు. ఆయన వ్యాఖ్యల వల్లే అర్థం చేసుకోవచ్చు అక్కడి పరిస్థితి ఎలా ఉందో.వాయుకాలుష్యంగా వల్ల వాహనాలపై ప్రయాణాలు కూడా సాధ్యపడడం లేదు. కనీసం నచుకుంటూ వెళ్దామనుకుంటున్నా రోగాల బారిన పడాల్సి వస్తుందేమోనన్న భయం వెంటాడుతోంది. ఏటా గాలిలో నాణ్యత పడిపోతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ఇక ఏటా దీపావళి వచ్చిందంటే ఆ కాలుష్యాన్ని ప్రజలు భరించలేని పరిస్థితే వస్తోంది.అయితే.. వాయుకాలుష్యం కారణంగా ఢిల్లీలో టపాకాయలు పేల్చడాన్ని నిషేధించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా నిబంధనలు విధించారు. కానీ.. చాలా వరకు ప్రజలు ఆ రూల్స్ పట్టించుకోలేదు. ఫలితంగా ఢిల్లీ పరిసరాలతోపాటు చాలా చోట్ల గాలి నాణ్యత పూర్తిగా దిగజారింది. ఊహించినట్లే.. భయపడినట్లే ఢిల్లీ మరోసారి ప్రమాదంలో చిక్కుకుంది. పొగమేఘాలు ఆకాశాన్ని కమ్ముకోగా.. విషపూరితమైన గాలిని పీల్చుకునే పరిస్థితి వచ్చింది. దీపావళి వేళ బాణసంచా కాల్చవద్దని ఎంత మొత్తుకున్నా.. ప్రజలు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఢిల్లీ ఏకంగా గ్యాస్ ఛాంబర్‌ను తలపిస్తోంది.ఢిల్లీలో ఉదయం 5.30 గంటలకు అక్కడి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 700 కంటే ఎక్కువగా నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం. పలు ప్రాంతాల్లో పొగమంచు నిండిపోయింది. రోడ్లు కూడా కనిపించకుండా పోయాయి. రాజధానిలోని ఆనంద్ విహార్‌లో 740, గురుగ్రామ్‌లో 185, సిరిఫోర్ట్‌లో 480, డిఫెన్స్‌కాలనీలో 631, నోయిడాలో 332, షహదరలో 183, నజాఫ్‌ఘర్లో 282, పట్‌పర్గంజ్‌లో 513 పాయింట్లకు క్వాలిటీ పడిపోయింది. దీపావళికి ముందు 400 ఉన్న ఏక్యూఐ ఇప్పుడు 700 దాటింది. మెట్టల దగ్ధం, వాహనాల నుంచి వచ్చే పొగ, దీపావళి క్రాకర్స్ వెరసి ఢిల్లీని మరోసారి డేంజర్ జోన్‌లోకి నెట్టేసింది.

## రేపే శ్రీ కనకదుర్గమ్మ గాజుల అలంకరణ మహెూత్సవాలు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం మరియు అమావాస్య సందర్భంగా ఉదయం నుండి అమ్మవారి నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీ హెూమం, తదితర సేవలలో పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. నవంబర్ 3 న (రేపే) శ్రీ అమ్మవారి గాజుల అలంకరణ మహెూత్సవం సందర్భంగా ఏర్పాట్లను ఆలయ ఈవో కె ఎస్ రామరావు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో గాజులను విరాళముగా అందజేస్తున్న పలువురు భక్తులకు ఆయన అభినందించారు.

## సుమన గ్యాస్ కంపెనీలో వినియోగదారులకు ఉచిత గ్యాస్ సిలెండర్ అవగాహన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం ఇచ్చిన ఉచిత వంట గ్యాస్ సిలెండర్ హామీలు శుక్రవారం నుండి తెల్లరేషన్ కార్డులు ఉన్న వారికి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం సందర్భంగా బి ఆర్ టి రోడ్డు లోని సుమన (ఐ ఓ సి) గ్యాస్ కంపెనీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని, అర్హులైన వారందరూ ఆధార్ కార్డు మరియు బ్యాంక్ అకౌంటు లను ఫోన్ నెంబర్ తో అనుసంధానం చేసుకోవాలని, అలా లేని పక్షంలో సరిచేసు కోవాలని సుమన గ్యాస్ కంపెనీ సందర్శించి లబ్దిదారులకు పలువురు కార్పొరేటర్లు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి),51 వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్, 48వ డివిజన్ నాయకులు అత్తులూరి పెదబాబు, మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.కార్పొరేటర్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి, ఎమ్ పి కేసీనేని చిన్ని కి, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**● ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో గల, త్రిమూర్తి చౌక్ నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలలో పాల్గొని పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ, కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసిన మాజీ మంత్రి,పి ఏ సి మెంబర్, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు , సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జ్ మల్లాది విష్ణు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నవంబర్ 1 వ తేదీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పించారని తెలిపారు. 1956 లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రారంభించినపుడు నుంచి నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. దురదృష్టం సాతు ఆంధ్ర రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోయినప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పని చేశారని తన ప్రభుత్వ హయంలో 5 సంవత్సరాలలో ఏ ఒక్క సంవతసరం కూడా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరపకుండా పొట్టి శ్రీరాములు యొక్క ప్రాణ త్యాగానికి ఫలితంగా వచ్చిన ఆంధ్రరాష్ట్రాని, పొట్టి శ్రీరాములు ని, అప్పటి నాయకులను చంద్ర బాబు నాయుడు అవమానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో అనేక మంది నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరపాలని కోరారని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయిన మొదటి సంవత్సరంలోనే నవంబర్ 1వ తేదీన అధికారికంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపాలని ఆదేశాలు జారీ చేసి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 5 సంవత్సరాలు కూడా నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. 2024 లో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని మళ్లీ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరపకుండా మరిచిపోయారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం లేకుండా ఈ కూటమి ప్రభుత్వం , చంద్రబాబు చేసారని మండిపడ్డారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్లే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని డిప్యూటీ సియం పవన్, సియం చంద్రబాబు అనేక సార్లు చెప్పారన్నారు. చంద్రబాబు , పవన్ కు ఇప్పుడెందుకు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం గుర్తుకులేదని ప్రశ్నించారు. చంద్రబాబు తన తప్పును సరిదిద్దుకోవాలన్నారు. నవంబర్ 1ని ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపాలని డిమాండ్ చేసారు. అనేక సభల్లో చెప్పిన పవన్ కు ఇప్పుడెందుకు పొట్టిశ్రీరాములు త్యాగం గుర్తుకులేదని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని అవమానించొద్దని చంద్రబాబు, పవన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి , ఎమ్ డి ఇర్ఫాన్ , బాపతి కోటిరెడ్డి , శిరంశెట్టి పూర్ణ , ఆర్యవైశ్య నాయకులు కొనకళ్ల విద్యాధరరావు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో వెలుగులే లక్ష్యంగా పెన్షన్ల పంపిణీ

- అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాం
- రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నవారు విమర్శలు చేయడం సిగ్గుచేటు
- త్వరలోనే కొత్త పెన్షన్ల మంజూరుకు శ్రీకారం చుడతాం
- పేదల ఆదాయం పెరగాలి.. ప్రజల జీవన ప్రమాణాలు మారాలి
- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**పేదల కళ్లల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం చిలకలపూడి ఐదో డివిజన్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి పాల్గొన్నారు. మంచంపై నుండి కదల్లేని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు సహా అన్ని వర్గాల పెన్షన్ దారుల కళ్లల్లో కనిపిస్తున్న సంతోషం అనిర్వచనీయం అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే నాడు ఎన్టీఆర్ పెన్షన్ల వ్యవస్థను ప్రారంభించారన్నారు. 2014-19 అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్ ఏకంగా రూ.1800 పెంచి రూ.2000 చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. తర్వాత వచ్చిన పాలకులు రూ.3000 పెన్షన్ హామీని ఐదు సంవత్సరాల పాటు నాన్చి నాన్చి.. ప్రజల్ని దగా చేశారు. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రాగానే హామీ మేరకు రూ.4000 చేయడమే కాకుండా ఏప్రిల్ నుండే పెన్షన్ అమలు చేశాం. జగన్ రెడ్డి చేసిన పాపాలు, దుర్మార్గాల కారణంగా వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టిపోయాయి. రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయింది. వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతున్నాం. ప్రతి నెలా రూ.2700 కోట్లను పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఉద్దేశ్యపూర్వకంగా పెన్షన్లు రద్దు చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే పెన్షన్లు అమలు చేశాం. ఈ రోజునే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా ప్రారంభించాం. రేపటి నుండి గుంతల రోడ్ల నుండి రాష్ట్రానికి విముక్తి కల్పించే పథకానికి శ్రీకారం చుట్టాం. పంచాయతీల్లో కూడా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగాలు కల్పించాలని శ్రమిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో ఏపీకి స్వర్ణయుగం సాకారం చేస్తాం. ప్రస్తుతం విద్యుత్ రంగంలో ఎదురవుతున్న అవస్థలకు కారణం గత పాలకుల నిర్ణయాలే. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో 19వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తిని సాకారం చేస్తే.. జగన్ రెడ్డి ఐదేళ్లు విద్యుత్ ఉత్పత్తి చేయకుండా ధరలు పెంచి, కొనుగోలు చేసి దోచుకున్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. సోలార్, విండ్, పంపింగ్ పవర్‌తో పాటుగా గ్రీన్ ఎనర్జీకి కూడా శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలేకుండా చూస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు ఇబ్బందులు లేకుండా ఉత్పత్తి పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. పారిశ్రామిక పాలసీకి కూడా శ్రీకారం చుట్టాం. సామాన్యులు కూడా పరిశ్రమలు పెట్టి, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. త్వరలోనే మచిలీపట్నంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు ప్రారంభించబోతున్నాం. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా విద్యుత్ ఉత్పత్తి పెంచి, తద్వారా చార్జీలు కూడా తగ్గించి చూపిస్తామని మంత్ర కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## రీసర్వే గ్రామ సభలను రైతుల ఉపయోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలి.

**టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆండ్రాజు శ్రీనివాసరావు.**



**కలిదిండి నవంబర్ 1 (వార్తా ప్రభ)** రీ సర్వే గ్రామ సభలను రైతులందరూ ఉపయోగించుకుని భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు కోరారు. కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో రీ సర్వే గ్రామ సభలో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని,ఉద్దేశంతో నిర్వహిస్తున్నా రీసర్వే గ్రామ సభలలో విస్తీర్ణం తేడాలు,పేర్లు మార్పులు, ఆధార్ నెంబర్లు మార్పు,ఫోటో మార్పులు,పాస పుస్తకములు కొరకు అప్లికేషన్లు,సెపరేట్ ఎల్ పి ఎం చేసుకొనుటకు తదితర భూ సమస్యలను ఈ గ్రామ సభల ద్వారా పరిష్కారం అవుతాయని ఈ సేవలను రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంద్రాజు రత్నమని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ కుమార్,సర్వేయర్ మహమ్మద్ షమీ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల,వివిధ గ్రామాల వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు ,తెలుగుదేశం పార్టీ నాయకులు అంద్రాజు దుర్గారావు,ఒడుగు గణపతి,కోక ఉమామహేశ్వర రావు,బల్ల రాజు, తిరుమని గోపాల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జల్లి సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రేమవిందు

**రెడ్డిగూడెం నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి))**:రెడ్డిగూడెం మండలం, రంగాపురం గ్రామ పంచాయతీ శివారు రెడ్డికుంట కు చెందిన జల్లి రామకృష్ణ కుమారుడు జల్లి సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా సాయికుమార్ అన్నయ్య జల్లి దుర్గాప్రసాద్ సహకారంతో రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్నదానం) నిర్వహించారు. వారికి సంస్థ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా



సంస్థల ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఎంతో గర్వంగా ఉందని, ఇలాంటి సంస్థ మన పరిసర ప్రాంతాల్లో ఉండటం ఎంతో శుభపరిణామం అని, ఎంతో నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధితో, నిరాటంకంగా విద్యార్థులకు, వృద్ధులు, వితంతువులకు చేస్తూ ఉన్న సేవలు ఎంతో గొప్పవి అని కొనియాడారు. ఈ సంస్థ నిర్వాహకుల నిజాయితీ గుర్తించి అడగకుండానే దాతలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రేమవిందు మరియు మరియు విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనసాగించేందుకు అవసరమైన సహకారాన్ని ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీస్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు అందించాలని కోరారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ బాలికల మధ్య సందడిగా దీపావళి వేడుకలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానిపురంలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్లో గురువారం దీపావళి వేడుకలను సందడిగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పశ్చిమ బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని హాస్టల్ విద్యార్థులతో దీపావళి పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ విద్యార్థులతో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు దీపావళి టపాసులు, స్వీట్లు అందజేశారు. విద్యార్థినులు బాణసంచా కాలుస్తూ హాస్టల్లో సందడి చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ టి ఆదిలక్ష్మి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనరల్ సెక్రెటరీ బోగవల్లి శ్రీధర్, భవానిపురం మండలాధ్యక్షులు పచ్చిపులుసు ప్రసాద్, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయ్, కార్పోరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ కు ఇకముందు మహర్దశ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ ప్రభుత్వ వైద్యశాలకు మహర్దశ వచ్చింది. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. పశ్చిమ ప్రభుత్వాసుపత్రులలో పెద్దదైన షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి . 30 పడకల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. ఈ హాస్పిటల్ రోజు రోజుకి రోగుల తాకిడి ఎక్కువై ఇబ్బందికర వాతావరణం లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గా పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుక్రవారం ఆస్పత్రుని సందర్శించి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్ తో అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. రాజా సాహెబ్ ఆసుపత్రిని ఆనుకుని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కుడా ఉపయోగించుకొని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం ఉన్న ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని ఆలోచిస్తున్నారు. అతి త్వరలో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రిని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## చేజర్లలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు



**చేజర్ల నవంబరు 01 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేజర్ల మండల అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసరావు ఆరో వార్డు మెంబరు సి హెచ్ బాబు సమక్షంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఆమర్తులూరు ప్రభాకర్ రావు బొగ్గవరపు సుధాకర్ రావు అమరా సురేంద్ర దేవతి లక్ష్మణ గాదంశెట్టి నాగేశ్వరరావు మాదాల జనార్ధన్ నాయుడు కమలేష్ సురేష్ శేషయ్య నాయుడు అలాగే శ్రీ పొట్టి శ్రీరాములు యొక్క అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న రావి లక్ష్మీనరసారెడ్డి



**చేజర్ల నవంబరు 01 (వార్తాప్రభ)** మండల వ్యాప్తంగా శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు.చేజర్ల గ్రామంలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చేజర్ల మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం మాకూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు.పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ కూటమి ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు.

# భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి..!

## "ఏక్తా దివస్" (సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి) కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్

(సి రాజా రెడ్డి)

**వైయస్సార్ జిల్లా,నవంబర్ 1:** భిన్నత్వంలో ఏకత్వం, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా వెలుగొందుతున్న.. మన భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిస్తూ.. అదే "ఏక్తా దివస్" ముఖ్య ఉద్దేశ్యమని డిఆర్వో గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని.. గురువారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ లో.. రాష్ట్రీయ "ఏక్తా దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా...డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులతో కలిసి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశపు "ఉక్కు మనిషి"గా ప్రపంచ దేశాలకు స్ఫూర్తిని ఇచ్చిన.. సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి రోజును.. భారత ప్రభుత్వం "ఏక్తా దివస్" గా పరిగణించి ఆయనను స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు జన్మించిన సర్దార్.. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా.. స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేశారన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడైన సర్దార్.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగిన స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం






కోసం సర్దార్ అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించడంతో పాటు.. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారని, అందులో.. అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా కూడా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని.. ఆయన సేవలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా.. గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో.. 2018 అక్టోబరు 31న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఏకత్వ చిహ్నము) అని నామకరణం చేశారన్నారు. అంతేకాక 'సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ ఇంటిగ్రేషన్ ట్రస్ట్' ఈ స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును చేపట్టిందని.. ఆయన యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ముందుగా.. "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషిచేస్తానని" సభకు హాజరైన వారందరి చేత డిఆర్ఓ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో.. కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో బలహీనవర్గాల సంక్షేమానికి, సాధికారతకు భరోసా



**పామూరు నవంబర్ 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నవంబర్ ఒకటో తారీకు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని పురస్కరించుకొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని 269 బూత్ ఇంచార్జ్ షేక్ ఫత్తు మస్తాన్, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ పేదల వెలుగుల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మంచం పై నుండి కదల్లేని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, సహా అన్ని వర్గాల పెన్షన్ దారుల కళ్ళల్లో కనిపిస్తున్న సంతోషం అనిర్వచనీయం అన్నారు.ఎంతో బాధ్యత కలిగిన ప్రభుత్వ సచివాలయ ఉద్యోగులు మరియు టిడిపి శ్రేణులు 4000 రూపాయలు పెన్షన్ దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగి గాయత్రి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, పామూరు టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## మరో పది సంవత్సరాలు,ఇదే అనందం మీలో ఉంటుంది.

● పింఛన్ పంపిణీలో బిజెపి నాయకులు గంగునేని వరప్రసాద్.



**మండవల్లి నవంబర్ 1 (వార్త ప్రభ)** మండవల్లి మండలం, మండవల్లి మొదటి వార్డ్ అగ్రహారంలో. ఉదయం ఆరు గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు డా"కామినేని శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు స్థానిక బిజెపి నాయకులు గంగునేని వరప్రసాద్ చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా గంగునేని మాట్లాడుతూ,ప్రతీ నేల మొదటి తేది వస్తుంది అంటే, పింఛన్లు దారులతో పాటు నాయకులమైన మాకూ కూడా చాలా అనందగా ఉంటుందని, మా ప్రాంత వాసులకు మా చేతుల మీదుగా పింఛన్లు ఇచ్చే అవకాశం కల్పించి మాకు గౌరవం పెంచిన. ఎన్డియే ప్రభుత్వానికి మా శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ కి ఋణపడి ఉంటామని గంగునేని అన్నారు.పింఛన్లు దారులను ఉద్దేశించి మాట్లాడుతూ,గత ఐదు నెలలుగా మీలో చాలా ఆనందం చూస్తున్నామని ఇదే అనందం ఈ ఐదు సంవత్సరాలే కాదూ,మరో ఐదు సంవత్సరాలు ఇలాగే మీలో అనందం మేము చూస్తామని అన్నారు.ఈ నెల నుంచి ఫ్రీ గ్యాస్ సరఫరా మొదలు అవుతుందని.. అది ఏలా చేసుకోవాలో లబ్ధిదారులకు వివరించారు.ఈ ప్రభుత్వం మీ కోసమే పనిచేస్తుందని.. త్వరలో ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అన్ని పూర్తి ఆవుతాయి అని గంగునేని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ , ఎడ్యుకేషన్ అసిస్టెంట్ యమ్ శేష సాయికుమార్,అంగన్వాడీ కార్యకర్త కె. సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## విఎంసి చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులకు ఆదేశాలు






**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో విఎంసి చేపట్టిన పనులలో పురోగతి ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో శాఖాధిపతులతో అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు, నగరంలో విఎంసి చేపట్టిన పనులు, ఎంతవరకు పనులు అయ్యాయి, ఇంకా ఏమేం పనులు చేపట్టాల్సిన ఉన్నది, వంటి విషయాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఇంజనీరింగ్ విభాగం వారు చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, ఎందులోనూ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీర్లు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. గత కౌన్సిల్లో తీసుకున్న తీర్మానాలపై అధికారులు తీసుకున్న చర్యలు, వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోసం, నగర అభివృద్ధి తీర్మానించిన కౌన్సిల్ ప్రతిపాదనలపై అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, అసిస్టెంట్ కమిషనర్లు రెవెన్యూ, పాల్గొన్నారు.

## ఆదర్శ సౌర గ్రామాలను గుర్తించండి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లాలో ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుకు అర్హత ఉన్న గ్రామాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌరశక్తిని ప్రోత్సహించేందుకు జిల్లాకు ఒక సౌరశక్తితో పనిచేసే గ్రామాన్ని రూపొందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి-సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన ఆదర్శ సౌర గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆదర్శ సౌర గ్రామాల కోసం మొదటిగా జిల్లాలో 5 వేలు పైబడి



జనాభా కలిగిన ఐదు రెవెన్యూ గ్రామాలను వచ్చే సమావేశం నాటికి గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భవనాలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా పథకాలు తదితర విద్యుత్ వినియోగానికి సంబంధించిన వాటికి పూర్తి స్థాయిలో సౌరశక్తి ఫలకాలు అమర్చడం జరుగుతుందన్నారు. ఆరు నెలల సమయం గడిచిన అనంతరం పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఆధారంగా ఆదర్శ సౌర గ్రామాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. ఎంపికైన ఆదర్శ సౌర గ్రామానికి కేంద్ర ఆర్థిక సహాయం కింద రూ.కోటి నిధులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం సత్యానందం, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, పీఎం సూర్య ఘర్ పథక నోడల్ అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ. పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని.



**ముదినేపల్లి నవంబర్ 1 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ముదినేపల్లిలో ఈరోజు కృష్ణ మిల్క్ యూనియన్ " పాల ఉత్పత్తి దారులకు బోనాస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాడి రైతులకు ఆయన చేతుల మీదుగా బోనాస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 45 డివిజన్ లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక 45 వ డివిజన్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం సితార సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా పేరం సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశానుసారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని సూచనల మేరకు డివిజన్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. తెలుగుదేశం సభ్యత్వం ద్వారా ఐదు లక్షల రూపాయల బీమా లభిస్తుందని చెప్పారు. అలాగే తెలుగుదేశం సభ్యత్వం తీసుకోవడం వలన అనేక ప్రయోజనాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు. తెలుగుదేశం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకురాలు తుపాకుల రమణమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుభాని, తెలుగుదేశం నాయకులు దయాసాగర్, చంద్రశేఖర్, మనోహర్, షేక్ రఫీ, ఇతర డివిజన్ల నాయకులు మైలవరపు దుర్గారావు బొడ్డుపల్లి శ్రీనివాసరావు,చిన్న సుబ్బయ్య, కే. గంగాధర్ రెడ్డి ,నాగోతి రామారావు, పితాని పద్మ, నందకుమారి, ఈగల సాంబ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి తదితరులు పాల్గొన్నారు.

## దీపం 2 పథకంపై అవగాహనా సదస్సు



**కలువాయి నవంబరు 01 (వార్తాప్రభ)** మండలంలో దీపం 2 పథకం పై ఎల్పిజి గ్యాస్ వినియోగదారులకు బాలాజీ హెచ్పి గ్యాస్ గ్రామీణ్ విత్రక్ గ్యాస్ ఏజెన్సీ అవగాహనా సదస్సును శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇవాళ ఉ.10 గంటల నుంచి ప్రారంభం కానుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగమైన సంవత్సరానికి 3 ఫ్రీ సిలిండర్లు ఎలా పొందాలి వాటి అర్హతలేంటి అనే అంశంపై మాట్లాడారు.ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ తీసుకున్న ప్రతి వినియోగదారుడు తెల్ల రేషన్ ఆధార్ కార్డు మరియు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండి గ్యాస్ డీలర్ వద్ద ఈ కేవైసీ చేయించుకొని ఉండాలని తెలిపారు.పూర్తి నగదు చెల్లించి సిలిండర్ తీసుకున్న 2 రోజుల్లో ప్రభుత్వం నగదును తిరిగి వినియోగదారుని ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.ఏదైనా సమస్య ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కి ఫోన్ చేయాలన్నారు.మొదటి సిలిండర్ కు మార్చి 31 లోపు రెండోది జులై 31 మూడోది నవంబరు 30లోపు తీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది కూటమి నాయకులు పంచాయతీ కార్యదర్శి విఆర్ఓ మరియు ఎల్పిజి గ్యాస్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## విలువైనది సుగుణము



సుగుణమే సువర్ణము
మనిషికి ఆభరణము
జీవితాన అందము
గుబాళించు గంధము
కీర్తితెచ్చు సుగుణము
స్ఫూర్తినిచ్చు సుగుణము
శోధింపగ శ్రేష్ఠము
దైవానికి ఇష్టము
అల్లుకో! బ్రతుకులో
సుగుణాల హారాలు
వేసుకో ! మెడలో
చేరు విజయ తీరాలు
నాశనము కానిది
మేలు చేయు బ్రతుకున
స్వార్థమసలు లేనిది
గుర్తించుము మనసున
విలువైనది సుగుణము
కల్గియుండు నిత్యము
మానవ జన్మలోన
అదే ఆణిముత్యము

-గద్వాల సోమన్న
9966414580

## రెవెన్యూ రీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులు.



**కైకలూరు నవంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మండల పరిధిలోని రాచపట్నం గ్రామంలో రెవెన్యూ రీ సర్వే గ్రామసభలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులు,ఈ సందర్భంగా రాచపట్నం పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం, అగ్రహారం గ్రామాల్లో పూర్వం నుండి ఉన్న స్మశాన వాటిక రెండు సంవత్సరాల క్రితం నేషనల్ హైవే165 రోడ్డు పడడం వలన ఆ రోడ్డులో కలిసిపోయింది.కావున స్మశాన వాటికకు స్థలం కేటాయించి,ఆ స్థలాన్ని లెవెలింగ్ చేసి ఇప్పించాలని కైకలూరు తహశీల్దారును ఆర్జీ పూర్వకంగా కోరిన కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్, కైకలూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా,టి దుర్గారావు, మానికొండ రాజారావు, మాదెం నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, గ్రామస్థులు, రైతులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

### శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం.. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతా యు తంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని పోలీసు కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు అన్నారు.ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలని ఆయన అన్నారు. ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ఈ రోజు పదవీ విరమణ చేయనున్న ఆరుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు గౌతమీ షాలి , కృష్ణమూర్తి నాయుడు మరియు పోలీస్ అధికారులు కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేయు అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీవిరమణ పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. సబ్ఇన్స్పెక్టర్అఫ్ పోలీస్సి.ఎస్.బి.డి ఆనంద్ కుమార్, రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్సి.ఏ.ఆర్ ఆర్ రామనాథం, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ కె పెద్ది రాజులు, (మాచవరం) అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ కే ఇమ్మానియేలు (గుణదల), హెడ్ కానిస్టేబుల్ సి.సి,ఎస్, డి వి శ్రీనివాసరావు, హోంగార్డుహోంగార్డు ఆఫీస్ ఎస్ ప్రసాద్ తదితరులు పదవీ విరమణ పొందిన వారిలో వున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు గౌతమీ షాలి , శ్రీ కృష్ణ మూర్తి నాయుడు, ఏ.ఆర్.ఏ.సి.పి. డి.ప్రసాద రావు, ఏ. ఓ. సునీత, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, పదవీవిరమణ చేయుచునన్న పోలీసుల కుటుంబాలు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాగూర్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## ఎస్జై సైదులు చేతుల మీదగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**అనుమసముద్రంపేట నవంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఏఎస్పేట ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు.రోల్ ఆఫ్ యూత్ టు ప్రివెంట్ సైబర్ క్రైమ్ అనే అంశం మీద వ్యాసరచన పోటీని నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఎస్ఐ సైదులు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ప్రథమ బహుమతి పివి హేమ శృతి చౌదరి రెండవ బహుమతి వి సాయి మహత్ మూడవ బహుమతి పి.ప్రవల్లిక లు సాధించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో పోలీసుల యొక్క విధులను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా సైబర్ నేరాల వల్ల సమాజంలో ఎలా మోసాలకు గురవుతున్నారు ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి హెచ్ఎం కె దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయులు ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరికెపూడి గాంధీకి అభినందనలు తెలిపిన జనంపల్లి



**కూకట్ పల్లి,నవంబర్1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి పీఏసీ చైర్మన్ ,శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడిని దీపావళి పండుగ సందర్భంగా కలిసి జనంపల్లి పురందరెడ్డి అభినందనలు తెలిపారు. . డివిజన్ ప్రజలకు, కాలనీవాసులకు, ముఖ్య నాయకులకు, పత్రిక మిత్రులకు, ఉన్నతాధికారులకు, కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు, బంధుమిత్రులకు దీపావళి పండుగ సిరి సంపదల కోటి వెలుగుల రావళి రావాలని మన అందరి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ దీపావళి పండుగ శుభాకాంక్షలు పేరుపేరునా తెలుపుతూ అధ్యక్షులు జె.పురేందర్ రెడ్డి కోరుతున్నట్లు తెలియజేశారు.

# టి.పి.సీ.సి.చీఫ్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి,నవంబర్1:(వార్తా ప్రభ ప్రతినిధి)** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో దీపావళి పండుగ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం కుటుంబ సమేతంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కి దీపావళి శుభాకాంక్షలు తెలియజెశారు.

# టిటిడి బోర్డు మెంబర్ బొంగు నూరి మహేందర్ రెడ్డికి అభినందనల వెల్లువ.



**కూకట్ పల్లి,నవంబర్1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన బొంగునూరి మహేందర్ రెడ్డికి, అనుగోలు రంగశ్రీ కి పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మమ్మారెడ్డి ప్రేమ కుమార్ శుక్రవారం బొంగునూరు మహేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. అనంతరం జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యురాలు అనుగోలు రంగశ్రీనీ ఆమె నివాసంలో కలిసి శాలువతో సత్కరించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి



**మల్కాజ్ గిరి నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజ్ గిరి చౌరస్తాలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ప్రేమ్ కుమార్ బి బ్లాక్ వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్, సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్, కొండ గౌడ్,సంతోష్ రాందాస్,నాగరాజు,సురేష్ 1సింగ్,బాబు ,సత్య నారాయణ,రాంచచందర్,ఫరీద ,నహీంఖాన్, యాదగిరి ,కిషోర్,సంగీత,చంద్రకళ,నిర్మల, లాస్య,లక్ష్మి,మహాలక్ష్మి,సిరిగిరి రాజు,శ్రీరామ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి రోహిత్ బాబు జన్మ దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకట యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు అనంతరం జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ చౌరస్తాలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, సాదు పరమేష్, నాగరాజు, బాలరాజు యాదవ్, ఫరీద్ సిరిగిరి రాజు, ముత్యం యాదగిరి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచందర్, నాగరాజు ఫరీద్, వైనాల ప్రవీణ్, స్వీటీ, యాదగిరి,సతీష్,కొమురయ్య,సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, శంకర్, మొహిన్, ఫాసియుద్దీన్, వెంకట్, సయ్యద్ మబ్బు, ఇస్తారి, సతీష్, తదితరులు పాల్గొన్నారు



# ఫ్యూచర్ ఫౌండేషన్ లో పండ్లు పంపిణీ



**మల్కాజిగిరి :నవంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పి వి ఎన్ కాలనీ ఫ్యూచర్ ఫౌండేషన్ లో మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సంపత్ రావు, శంకర్రావు, ప్రశాంత్, కిషోర్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళను పరామర్శించిన మేయర్ స్రవంతి

**గిరిజన మహిళపై లైంగిక దాడికి పాల్పడిన మల్లినేని పెంచల నాయుడుని వెంటనే అరెస్టు చేయాలి... రాష్ట్ర యానాదుల సంఘం అధ్యక్షుడు కేసి పెంచలయ్య డిమాండ్**



**చేజర్ల నవంబరు 01:(వార్తా ప్రభ ప్రతినిధి)** గిరిజన మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడు మల్లినేని పెంచలనాయుడుని వెంటనే అరెస్ట్ చేయాలంటూ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య డిమాండు చేసారు.యానాదుల సంక్షేమ సంఘం బృందం శుక్రవారం చేజర్ల మండలంలోని యనమదల ఎస్టీ కాలనీకి వెళ్లి భాధితురాలితో మాట్లాడి పూర్తి వివరాలుతో కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం వారికి అండగా ఉంటామని చెప్పడమైనది.జిల్లా ఉన్నత అధికారులు స్పందించి భాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.అలాగే కేసును ఉపసంహరించుకోవాలని భాధితురాలిని బెదిరించే వారిని హెచ్చరిస్తున్నామని తెలిపారు. అలాగే బాధితురాలికి నిందితుల వైపు నుంచి బెదిరింపులు ఎక్కువ అయ్యాయని పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రక్షణ కల్పించాలని కోరారు. ఇప్పటికే నమోదైన కేసు విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆత్మకూరు డిఎస్పీని కోరామని వారు సానుకూలంగా స్పందించారన్నారు.అలాగే నెల్లూరు మేయర్ స్రవంతి శుక్రవారం ఎనమదల గ్రామానికి వెళ్లి బాధిత గిరిజన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు. దాడికి పాల్పడిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గిరిజన మహిళకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యానాదుల సంఘం అధ్యక్షులు కెసి పెంచలయ్య అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర నాయకులు తిరివీధి సతీష్ చంద్ర, మల్లిక నాగరాజు పాల్గొన్నారు.



# టిపిసిసి అధ్యక్షులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి,నవంబర్1:(వార్తా ప్రభ ప్రతినిధి)** :టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ శుక్రవారము మర్యాదపూర్వకంగా కలిసి శలువతో సన్మానించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజెశారు. ఈ కార్యక్రమంలో 122 డివిజన్ అధ్యక్షులు భష్పాక యాదగిరి,నాగుల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో దేవులపల్లి కృష్ణశాస్త్రి 127 వ జయంతి వేడుకలు

## సంఘుసంస్కర్త దేవులపల్లి కృష్ణశాస్త్రి -ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్



**కాకినాడ. నవంబర్ 01:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో భావ కవితా పితామహుడు , పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. భావ కవితా భాస్కరుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతంతో ప్రారంభమైన ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ అరసం కాకినాడ శాఖ అధ్యక్షులు పి సుబ్బరాజు మాట్లాడుతూ అభ్యుదయ , భావ కవితల తారతమ్యాన్ని వివరించి ఆత్మాశయ రీతిలో రచనలు చేసిన ఆంధ్ర షెల్లి దేవులపల్లి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలతో పాటు సాహిత్యాన్ని చదవాలని సాహిత్యం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. దేవులపల్లి వేడుకలు తమ కళాశాలలో నిర్వహించిన అరసం పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అరసం ప్రధాన కార్యదర్శి పద్మజవాణి మాట్లాడుతూ దేవులపల్లి మన ప్రాంత కవి కావడం మన అందరి అదృష్టమని అన్నారు.కృష్ణశాస్త్రి పాటలను పాడి అలరించారు. విద్యార్థులు యువ కవులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా చేసిన ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్ కృష్ణశాస్త్రి జీవిత విశేషాలను తెలిపారు. కవి రచనలను వివరిస్తూ ఆయన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. గౌరవ అతిథి గరికపాటి సూర్యనారాయణ కృష్ణశాస్త్రితో తనకు గల అనుబంధాన్ని వివరించారు.విశిష్ట అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ, అద్దేపల్లి జ్యోతి కృష్ణశాస్త్రి రచనలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యువకవి సమ్మేళనం నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. కృష్ణ శాస్త్రి రచించిన కవితలు, పాటల పోటీలను నిర్వహించి ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు . ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల తెలుగు శాఖ డీన్ టి. తేజేశ్వరరావు,ప్రముఖ రచయితలు మాకినీడి సూర్య భాస్కర్, గౌరి నాయుడు,దుర్గా ప్రసాద్, తదితర సాహితీ ప్రియులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి



**కంచికచర్ల,నవంబర్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40 వ వర్ధంతిని పురస్కరించుకుని మందా వజ్రయ్య అధ్వర్యంలో గురువారం నాడు కంచికచర్ల పట్టణంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందిగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా. వజ్రయ్య మాట్లాడుతూ ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదుల పూర్ణచంద్రరావు, గోగినేని వెంకటేశ్వరరావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మకు ఘన నివాళులు

**జూబ్లీహిల్స్ నవంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా అన్నారు. గురువారం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా బోరబండ డివిజన్ ఎన్ఆర్ఆర్ పురం సైట్ 1, కార్యాలయం సమీపంలో ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధలు స్వీకరించి ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ, కాసుల మహేష్, కృష్ణవేణి, బోరబండ డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు వివిధ బస్తీ నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# టీటీడీ చైర్మన్ కు ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,నవంబర్ 1:(వార్తా ప్రభ ప్రతినిధి)** :తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి నూతన చైర్మన్గా టి. వి .5 అధినేత బీఆర్ నాయుడు నియమితులైన శుభసందర్భంగా వారి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందచేసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## “అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖి చేసిన” జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**అడ్డగూడూరు: నవంబర్ 01:(వార్తా ప్రభ ప్రతినిధి)** అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలోని అన్ని గదులను పరిశీలించారు, రోగులతో మాట్లాడుతూ వసతులు వైద్య సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని పీహెచ్సీల కంటే అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉన్నదని వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. తన సొంత మండలంలో ఉద్యోగం చేయటం అదృష్టమని ప్రశంసిస్తూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలలో పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య కు సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ ఉపేందర్, హాస్పటల్ సిబ్బంది సరోజన, నాగమణి, పవన్ రాజ్, మరియారాణి తదితరులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలి

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాదులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి ద్యాలయం పేరును అలాగే కొనసాగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర సమరయోధుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 56 రోజులు పాటు నిరాహార దీక్ష చేశారని కొనియాడారు. ఆయన ఆత్మార్పణతోనే మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ ఒకటో తేదీన ఆవిర్భవించిందని తెలిపారు. అటుపై తెలంగాణ కూడా కలిసి 1956 నవంబర్ 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆవిర్భవించిందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగు ప్రజలందరికీ ఎంతో చిరపరిచితులైన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును మార్చాలను కోవడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. కావున ఈ విషయమే పునరాలోచించి తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని ఆకుల శ్రీనివాస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వేరొక సంస్థకు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడితే అంతా సంతోషిస్తారని ఆయన పేర్కొన్నారు.

## “యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును సన్మానించిన” తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూరు : నవంబర్ 01:(వార్తా ప్రభ ప్రతినిధి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో భువనగిరి కలెక్టర్ హనుమంతరావు ఐకెపి సెంటర్లను పర్య వేక్షిస్తున్న సందర్భంలో తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు తన వ్యవసాయ క్షేత్రంలో వరి కోతలు మొదలైన సందర్భంగా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి వరి ధాన్యాన్ని అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. అనంతరం బిక్కేరు వాగు పై ఉన్న ధర్మారం చెక్ డ్యాము ను ఎమ్మెల్యే మందుల సామేలు,కలెక్టర్ హనుమంతరావు లు కలిసి పరిశీలించడం జరిగింది



## దీపావళి సదర్ సమ్మేళనంలో బీసీ ఐక్యవేదిక నేత “భేరి”




**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** నార్సింగి మున్సిపాలిటీ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగా నిర్వహించిన సదర్ సమ్మేళనానికి నార్సింగి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోర్ల వెంకటేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించిన సదర్ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అట్టహాసంగా జరిగిన యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని ఇది సదర్ సమ్మేళనం మరియు యాదవ సమ్మేళనానికి ప్రతీక అని అన్నారు. ఈ సదర్ సమ్మేళనంలో అధిక సంఖ్యలో యాదవులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దీపావళి సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతిఏటా ఎంతో ఘనంగా వెంకటేష్ యాదవ్ సదర్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, వేలాదిగా యాదవ్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మరియు అభిమానులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాళ్లందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. సదర్ పండుగ ఐక్యమత్యం అని అన్నారు. అందరు కూడా ఐక్యమత్యంతో ఉండి మన గ్రామ అభివృద్ధి మన రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రయాణించాలని యాదవుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ బండి శ్రీకాంత్ యాదవ్, గండిపేట్ ప్రశాంతి యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు గోకుల్ శివకుమార్ యాదవ్, గొర్ల హరీష్ యాదవ్, కుమ్మేరా శివకుమార్ యాదవ్, మిద్దెల తేజ యాదవ్, మిద్దెల దీక్షిత్ యాదవ్, మరియు గొర్ల వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## తిరువూరు శాసనసభ్యుని పెళ్లి రోజు సంబరాలు



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తిరువూరు శాసనస భ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు వివాహ దినోత్సవ ఉత్సవ మహోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మ్రి బోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు) , మండల మహిళా అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, ఆర్యవైశ్య ప్రముఖుడు అనుమోలు శివ బాజీ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, మాచిన అరవింద్ ,కిలారి అప్పారావు వెంపటి వేమన ఎం ప్రభాకర్ పట్టణ టిడిపి కార్యదర్శి సుధాకర్ పి రాంబాబు ఏ మల్లికార్జున రావు జనసేన కార్యదర్శి నందమూరి వెంకటేశ్వరరావు మేసుపాం సుధాకర్. గరిమల లోకేశ్వరరావు రామ మోహన్ ఎం రవీంద్ర వెంగళ వెంకటరామయ్య, మేకల సుధాకర్ దగ్గుల నాని తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఉచిత గ్యాస్ దీపం 2.0 పథకం

● రంగన్నగూడెంలో ఉచిత వంటగ్యాస్ సిలెండర్ల పథకానికి శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్-6 హామీల్లో భాగంగా తెలుగింటి ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఏడాదికి 3 వంటగ్యాస్ సిలెండర్ల ఉచిత పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని సీనియర్ టి.డి.పి. నేత, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు సాయంత్రం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు దీపం- 2.0 పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు ఉచిత వంటగ్యాస్ సిలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సీనియర్ టి.డి.పి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ దీపం-2.0 పథకం ద్వారా నాలుగు నెలలకు ఒక సిలెండరు చొప్పున ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా ఇవ్వటానికి రాయితీ రూపంలో ఏడాదికి రు.2684 కోట్లు ఖర్చు అవుచున్నా కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళటం చాలా అభినందనీయమని అన్నారు. ఒక్కో సిలెండరు ధర గరిష్టంగా రు.876 లు ఉండగా లబ్దిదారులకు సిలెండరు అందిన 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వమే ఇంధన సంస్థల ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో జమచేయటం జరుగుతుందని చెప్పారు.

## విద్వేషాలు రెచ్చగొడుతున్న బడే గౌతమ్ పై చర్యలు తీసుకోవాలి

● కోడూరు మండల జనసేన పార్టీ నేతల డిమాండ్

● గౌతమ్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జనసేన నేతలు




**కోడూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విద్వేషాలు రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్న అవనిగడ్డకు చెందిన బడే గౌతమ్ పై చర్యలు తీసుకోవాలని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు ఆ పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకుకోడూరు పోలీసు స్టేషన్ లో సిబ్బందికి ఫిర్యాదు కాపీని అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ తిరుపతి లడ్డూ అంశం పేరుతో బయటకు వచ్చిన గౌతమ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ల ఫ్లెక్సీని తగలబెట్టి, ఆ వీడియోను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయటం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతమ్ చర్యలతో కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయనీ,ఇలాంటి చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రవర్తించిన గౌతమ్ పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు , యర్రంశెట్టి దామోదర్ రావు, తోట సోమశేఖర రావు, సిద్దినేని అశోక్ నాయుడు , పూతబోయిన సీతారత్న సాయిబాబు , జరుగు లక్ష్మణ, , తాత శ్రీరామ్ మూర్తి, అప్పికట్ల వినోద్, పూతబోయన లక్ష్మణరావు, చందు రామాంజనేయులు,కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ దీపావళి మహిళల కుటుంబాల్లో మరింత వెలుగును తీసుకోవచ్చింది

● గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు



**గన్నవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్డీయే పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని గన్నవరం నియోజక వర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు అన్నారు. శుక్రవారం దీపం-2 పథకం లో భాగంగా గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను ఆయన నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుందన్నారు . ఈ దీపావళి ప్రతి ఇంట్లో మరింత వెలుగులు నింపిందని చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వం అర్హత కలిగిన మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనుందని తెలిపారు .గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్‌కు చెల్లించిన సొమ్ము వారి ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు . ఈ పథకం ద్వారా మహిళల కుటుంబ వ్యయాలు తగ్గుతాయని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో శివయ్య , గన్నవరం హెచ్ పి గ్యాస్ డీలర్ ప్రసాద్ , రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ళ చిన్న రామారావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబూరావు, జూపల్లి సురేష్, తెలుగు మహిళా నేతలు మండవ లక్ష్మి, మేడేపల్లి రమ, సులోచన దేవి, చిక్కవరపు నాగమణి, కాట్రగడ్డ అరుణ, టిడిపి నాయకులు బోడపాటి రవికుమార్, జాస్తి మురళి, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, షేక్ ఫిరోజ్, మండవ అన్వేష్, బుస్సే నాగ ప్రసాద్, తంగిరాల శ్రీనివాసరావు, కంచర్ల సూర్య , బిజెపి గన్నవరం మండల అధ్యక్షులు అనపరెడి చంద్రశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చిమట రవివర్మ , కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీడు అందుకున్న టిడిపి సభ్యత్వ నమోదు - నెక్కలపు శ్రీనివాసరావు



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** 40 వసంతాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జట్ స్పీడ్ తో ముందుకు వెళుతుందని కొర్లమండ టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు మీడియా సమావేశంలో చెప్పారు. సంక్షేమ అభివృద్ధి జోడుగురాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని దళిత గిరిజన బడుగు బలహీన మరియు మైనారిటీ వర్గాలకు సమన్యాయం జరగాలంటే ఒక చంద్రన్న వల్లే జరుగుతుంది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి హయాంలో పలు దశలలో నిర్మాణాలలో ఉన్న గృహాలకు బిల్లులు ఆపారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారందరికీ బిల్లులు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఆయన తెలియజేశారు. వికలాంగ వృద్ధాప్య వితంతు చేనేత గీత డప్పు కళాకారులకు హెచ్ఐవి బాధితులకు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు తదితరాల వారికి పింఛన్లు ప్రతినెలా మొదటి తేదీన ఉదయం ఐదు గంటలకే సూర్యోదయం కన్నా ముందు ఇంటి వద్దనే అందించడం జరుగుతుందని అదేవిధంగా ఒకటవ తేదీ ఉదయం 9 గంటలకే ఉద్యోగస్తులకు కూడా వారి బ్యాంకు ఖాతాలకు జీతాలు జమవుతున్నాయని ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం దీపావళి కానుకగా ప్రారంభమైందని ప్రతి తెలుగింటి ఆడపడుచు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ చటర్జీ చౌదరి, తెలుగు యువత అనుమోలు మురళి, బీకే కరీముల్లా నూక అశోక్ కందిమల్ల నాగేశ్వరరావు కట్టా రాకేష్ పైలట్ జి నాగ నిల్ కృష్ణారావు టి రాము ఎస్ కే రఫీ తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఉచిత గ్యాస్ దీపం 2.0 పథకం

● రంగన్నగూడెంలో ఉచిత వంటగ్యాస్ సిలెండర్ల పథకానికి శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్-6 హామీల్లో భాగంగా తెలుగింటి ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఏడాదికి 3 వంటగ్యాస్ సిలెండర్ల ఉచిత పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని సీనియర్ టి.డి.పి. నేత, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు సాయంత్రం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు దీపం- 2.0 పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు ఉచిత వంటగ్యాస్ సిలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సీనియర్ టి.డి.పి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ దీపం-2.0 పథకం ద్వారా నాలుగు నెలలకు ఒక సిలెండరు చొప్పున ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా ఇవ్వటానికి రాయితీ రూపంలో ఏడాదికి రు.2684 కోట్లు ఖర్చు అవుచున్నా కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళటం చాలా అభినందనీయమని అన్నారు. ఒక్కో సిలెండరు ధర గరిష్టంగా రు.876 లు ఉండగా లబ్దిదారులకు సిలెండరు అందిన 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వమే ఇంధన సంస్థల ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో జమచేయటం జరుగుతుందని చెప్పారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే ఎన్డీయే కూటమి ధ్యేయం

● దీపం - 2 పథకాన్ని ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు, నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఏపీలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం తొలివిడతగా గిద్దలూరు పట్టణం, క్లబ్ రోడ్డులో గల శ్రీరామ్ భారత్ గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ గారు నిలిస్తే ఆయన బాటలోనే ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందని, మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన చంద్రబాబు డ్వాక్రా సంఘాలు, మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి ఎన్నో పథకాలు ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికల వేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని, ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటైన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అన్నారు. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు 'దీపం' పథకం ప్రవేశ పెట్టి 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారన్నారు. నేడు వంటింటి పై భారం తగ్గించడంలో ముందడుగుగా వేసి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారన్నారు. మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలైన దీపావళి వెలుగులు నింపబోతున్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా పగడ్బందీగా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందించిందన్నారు. అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకం అమల్లోకి వచ్చిందని, ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ను పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లోనే డి.బి.టి. ద్వారా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా నగదు జమ అవుతుందన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలియచేస్తుంది అని అన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల తాహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటదాసు, ఇంచార్జ్ ఎంపీడీఓ చెన్నారావు, మరియు పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

## నూకసాని బాలాజి కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య



**గిద్దలూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించబడిన డాక్టర్ నూకసాని బాలాజి ని శుక్రవారం గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఒంగోలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో, దుశ్శాలుతో శుభాకాంక్షలు తెలిపారు.

## బంగారం మాయంపై కేసు కొట్టివేత..

**మచిలీపట్నం లీగల్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** యునిమోని ఫైనాన్స్ సర్వీస్ బందరు శాఖలో బంగారు ఆభరణాలు మాయమైన ఘటనకు సంబంధించిన కేసులో నిందితులపై నేరం రుజువు కాకపోవటంతో మచిలీపట్నం సెకండ్ క్లాస్ ఏజేఎఫ్ కోర్టు న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు.తమ శాఖ లాకరులో భద్రంగా ఉండాల్సిన తొమ్మిది ఖాతాలకు సంభందించిన పదకొండు లక్షల రూపాయల విలువైన నాలుగు వందల గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్లు గుర్తించిన మేనేజర్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.వారి సూచనల మేరకు 2019 మే 15 వ తేదీన చిలకలపూడి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అప్పట్లో స్థానికంగా ను , బ్యాంకింగ్ రంగంలో తీవ్ర చర్చనీయాంశమైన ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న అదే శాఖలో పనిచేసే కొల్లు రాము , అచ్యుత ధర్మేంద్ర కుమార్ ల తరుపున మచిలీపట్నానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది వై.వి నాగభూషణ రావు వాదనలు వినిపించారు.పదహారు మంది సాక్షులను విచారించిన అనంతరం నిందితులపై నేరం రుజువు కాకపోవటంతో న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించారు.

## జ్యోతుల నెహ్రూను గ్రామాలతో సత్కారించిన వాసిరెడ్డి ఏసు దాసు



**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యునిగా నియమితులైన కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వై వి.దాసు అభినందించారు.వాసురెడ్డి ఏసుదాసు నెహ్రూ స్వగృహం వెళ్ళి పూలమాలతో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో సీతయ్యదొర, కోరాక చిన్నబాబు, గోవర్తి కోటేశ్వరరావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఏపీ ఓబిసి చైర్మన్ గా శౌంరి నాగరాజు

● ప్రమాణస్వీకారం కు షర్మిల రాక



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఏపీ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గా శౌంరి నాగరాజు ఈనెల 8 న ప్రమాణం స్వీకారం చేయబోతున్నారు.ఈయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పెడన నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే.జిల్లా కేంద్రం మచిలీపట్నం లోని జి కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ను ఏర్పాటు చేసారు.పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల తో పాటు ఇతర నాయకులు ఈ సందర్భంగా జరిగే సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఉకవైపు నియోజకవర్గం నాయకులు నాగరాజు ను తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా అయన మాత్రం రాష్ట్రస్థాయి పదవి కి ఎగబాకడం విశేషం.

## కార్తీక మాస పూజలు ప్రారంభం



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మహా శివునికి గోత్రనామాలతో పాటు ఉదయం 6 గంటల నుండి అభిషేకాలు పూజలు సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం పూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం నుండి మార్గశిర శుద్ధ పాడ్యమి డిసెంబర్ రెండవ తేదీ సోమవారం వరకు కార్తీక మాస విశేష పూజా కార్యక్రమాలు వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ లలిత సహస్రనామార్చన , ఏకాదశ రుద్రాభిషేకం మహా హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మినీ గురుకులంలో దీపావళి

● పండగను విద్యార్థినులు మధ్య జరుపుకున్న మయూరి శ్యామ్ యాదవ్ సతీమణి మహేశ్వరి



**గూడూరు, నవంబర్ 1 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బండి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ ) దాతృతమ్ తో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల( మినీ గురుకులం ) నందు దీపావళి పండుగను పిల్లలతో కలిసి జరుపుకోవడం జరిగింది. విద్యార్థినిల చేత టపాకాయలు కాల్చి సంతోషంగా ఉండాలని తెలుపుతూ పిల్లలకు మయూరి శ్యామ్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలు అందరూ ఈ దీపావళి పండగను ఆనందంగా జరుపుకొంటారు, అదే విధంగానే మీకు కూడా ఈ దీపావళి పండుగ నాడు మీరు అందరూ కూడ సంతోషం గా దీపావళి పండుగను జరుపుకొని సంతోషంగా ఉండాలని.అదే విధంగా మీరు అందరూ బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , సతీమణి మహేశ్వరి , ఉపాధ్యాయునులు మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో ఘోర రోడ్డు ప్రమాదం

● ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టిన దోస్త్ వ్యాను ● ముగ్గురు మృతి....మరో 10మంది కి గాయాలు ● యుద్ధ ప్రతిపాదికన పోలీసులు సహా చర్యలు ● గాయపడ్డా వారిని హుటా హుటీనా ఆసుపత్రికి తరలించిన పోలీసులు






కొనకాల నాగరాజు


బోలకాని వెంకటేశ్వరరావు


సాయి కుమార్

**జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ శివారు ఇబ్రహీంపట్నం–చత్తీస్గడ్ 30 వ జాతీయ రహదారి బైపాస్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించగా మరో 10 మంది గాయపడ్డారు.పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం మండలం పుల్లూరు గ్రామం, ఏ. కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామాలకు చెందిన కొంతమంది బొప్పాయి కోతలకు ఇతర జిల్లాలకు వెళుతుంటారని ఈ క్రమంలో ఈ రెండు గ్రామాలకు చెందిన 13 మంది కూలీలు దీపావళి పండుగ జరుపుకోవడం కోసమని తిరిగి వారి వారి గ్రామాలకు పయనమయ్యారు.నెల్లూరు జిల్లా పొందలకూరు నుంచి ఈ 13 మంది దోస్త్ (అశోక్ లైలాండ్ మినీ వ్యాన్ AP 39 TM 7823)లో వస్తున్నారు.31 అక్టోబర్ 2024 గురువారం వేకువ జామున సుమారు 2.30 గంటల సమయంలో జి.కొండూరు గ్రామ శివారు బైపాస్ రోడ్డులో హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో పామాయిలు తోట వద్ద మైలవరం వైపు నుంచి ఎదురుగా వస్తున్న లారీ (TN 31 CA 7789)ని ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో పుల్లూరు గ్రామానికి చెందిన కొనకళ్ళ నాగరాజు (26) తలకు బలమైన గాయం కావడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. ముఠామేస్త్రి ఏ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బోలకాని వెంకటేశ్వరరావు(33), రామచంద్రపురం గ్రామానికే చెందిన ఉయాల్ల సాయి కుమార్ (34) లు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రామచంద్రపురం గ్రామానికే చెందిన మరో యువకుడు కొనకాల కోటేశ్వర రావు(25)కు తీవ్ర గాయాలు అయ్యా యనీ,మరో 9మంది కూలీలు కూడా గాయలతో విజయవాడ ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారని పోలీసులు తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొనకాల కోటేశ్వర రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**యుద్ధ ప్రతిపాదికన పోలీసులు సహా చర్యలు:** జి.కొండూరు బైపాస్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు మైలవరం ఏసిపి వై.ప్రసాదరావు ఆదేశాల మేరకు మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.చంద్రశేఖర్ మైలవరం ఎస్ఐ కె. సుధాకర్, జి. కొండూరు ఎస్ఐ సతీష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి హుటా హుటీనా సంఘటన స్థలాన్ని చేరుకొని యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టారు.ప్రమాదంలో గాయపడి రక్తపు మడుగులో చెల్లాచెదురుగా పడిఉన్న క్షతగాత్రులను తక్షణమే 108 అంబులెన్స్లు, రోడ్డు సేఫ్టీ వెహికల్స్ లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కొంతమంది ప్రాణాలు కాపాడారు.జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు సిబ్బంది ద్వారా ట్రాఫిక్ క్లియర్ చేయించారు. లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో పూర్తిగా ముందు భాగం ధ్వంసమైన దోస్త్ వ్యాన్ ను రహదారిపై అడ్డంగా ఉన్నా క్రేన్ తో పోలీస్ స్టేషన్ కు తరలించారు.




ఏలూరులో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో వస్తున్న"గ్రేటర్ అమరావతి" మాసపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి

–ఏలూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :

# పేదవారి ఇంటికే సంక్షేమం, ఉపాధి కల్పన దిశగా పనిచేస్తున్న సీఎం

● టీడీపీ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి డా, ఎస్ నాగరాజు



**తిరుపతి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి పెన్షన్ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నాడని తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో దీపావళి వెలుగులో ఉచిత గ్యాస్ ప్రారంభించడం జరిగిందని,అందుకు 895 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రం లో 175 అన్నా క్యాంటిన్లు ప్రభుత్వంతో దాదాపు 2లక్షల మంది పేదవారి కడుపునింపుతున్నామన్నారు. ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు, ఉద్యోగులకు, పెన్షనర్లకు 1న జీతాలు,రైతుల భద్రతకోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ప్రభుత్వం రైతులకు పాత బకాయిలు 1674 కోట్లు చెల్లించడం, బుడమేరు మూలంగా బాధితులుగా మారిన వారికి 618 కోట్లు పరిహారం,రాష్ట్ర మంతటా ప్రతి గ్రామములో పల్లె పండు గా ద్వారా 4500 కోట్ల తో అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రజలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా పనులు చేపట్టడం,పోలవరం ప్రాజెక్టు నిధులు మంజూరు చేపించడం జరిగిందన్నారు. వైసీపీ వారు మాట్లాడే మాటల్లో నిజంలేదని ప్రతి ఒక్క మాట అమలు చేసుకుంటూ పోతున్నామని ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ క్లియర్ చేస్తున్నారన్నారు. ఉచితంగా ఇసుకను అవసరమున్న ప్రజలు నేరుగా ట్రాక్టర్, బండ్లుతో తెచ్చుకోండి అని, సీనరైజ్ టాక్స్ రద్దు చేస్తున్నామని తెలిపారు. వారిని పోలీసులు కానీ, అధికారులు కాని అడ్డుకోవద్దని అధికారులకు ఆదేశాలిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలాంటి సందేహాలకు తావులేదని ఆయన అన్నారు.

# మహిళల అభివృద్ధికే కూటమి ప్రభుత్వం పెద్ద పీట



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** సూపర్–6 హామీల అమలులో భాగంగా దీపావళి పండుగ నుంచి దీపం–2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ అమలుకు టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్లోని ఇందిరానగర్ లో శుక్రవారం సాయంత్రం బాపులపాడు మండల టి డి పి , జనసేన ఆధ్వర్యంలో లబ్ధిదారులకు దీపం–2 పథకం కింద మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎం ఆర్ ఓ వి. నాగభూషణం , మారుతీ గ్యాస్ ఏజెన్సీ ఎం డి, ఇందుర్తి శిరీష ,టీడీపీ జనసేన–బీజేపీ కూటమి నేతలు, వద్రాణం హరిబాబు, చలమలశెట్టి రమేష్ బాబు, మూల్పూరి సాయి కళ్యాణి, దొంతు చిన్నా, చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల. వెంకట గోపాలకృష్ణ, అట్లూరి శ్రీనివాస్, గర్లపాటి రాజేశ్వరరావు, చిన్నాల చిన్నా , తోట మురళి, వడ్డి శివనాగేశ్వరరావు, దుట్టా శివన్నారాయణ , వేగిరెడ్డి పాపారావు, పుట్టా సురేష్ , దయాల రాజీవ్ కాంత్, వరిగంజి కిషోర్, వీర మహిళలు, పంచాయతీ వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు నివాళులర్పించిన జనసేన నేతలు

●ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు.



**కోడూరు, నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం అమర జీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ప్రాణ త్యాగం చేశారని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు అన్నారు. నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడానికి ప్రాణం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు యొక్క సేవలను స్మరించుకుంటూ ఆయన యొక్క విగ్రహానికి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు , యర్రంశెట్టి దామోదర్ రావు, తోట సోమశేఖర రావు, సిద్దినేని అశోక్ నాయుడు , పూతబోయిన సీతారత్న సాయిబాబు , జరుగు లక్ష్మణ, , తాత శ్రీరామ్ మూర్తి, అప్పికట్ల వినోద్, పూతబోయన లక్ష్మణరావు, చందు రామాంజనేయులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ అభివృద్ధికి రూ. 10కోట్లు మంజూరు – ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పట్టణంలోని ధనియాల పేట, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనిలకు రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేస్తూ పురపాలక పాలన, పట్టణాభివృద్ధి శాఖలు ప్రత్యక్ష జీవో జారీ చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనలో గుడివాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో తొలి అడుగు పడిందని, గుడివాడ పట్టణంలోని వార్డులు, శివారు కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషితో రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయినట్లు తెలిపారు. పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి రూ.4 కోట్లు, 30వ వార్డు పరిధిలోని ధనియాల పేటలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి రూ.3 కోట్లు, 28వ వార్డు పరిధిలోని వాంబే కాలనీ అభివృద్ధికి రూ.1.50 కోట్లు, ఇందిరానగర్ కాలనీలో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు విడుదల అయినట్లు పేర్కొన్నారు.

# నందివాడ మండలంలో దీపం పథకాన్ని ప్రారంభించిన కూటమి పార్టీల నేతలు



**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు మంచి చేయడం కోసం సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు అన్నారు. శుక్రవారం నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో దీపం పథకాన్ని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ(నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కూటమి పార్టీల నేతలు గ్యాస్ సిలిండర్లను అందించగా పలువురు లబ్ధిదారులు సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటీ సన్యాసిరావు, కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం



**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** భారతదేశంలో మొదటి కార్మిక సంఘమైన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముఠవర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్, ఏరియా ఆసుపత్రి సమీపంలోని ఏఐటియుసి జెండాలను యూనియన్ నాయకులు ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఏఐటియుసి జిల్లా కన్వీనర్ టి.తాతయ్య, గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్బాబులు మాట్లాడుతూ 1920వ సంవత్సరంలో భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఆవిర్భవించిందన్నారు. అనాటి నుండి నేటి వరకు కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. అనేక కార్మిక చట్టాలు ఏఐటియూసి ద్వారా సాధించుకుని, వాటిని అమలు చేయించుకున్నారన్నారు. అన్ని రంగాలలో ఉన్న లక్షలాదిమంది ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించి అగ్రగామి కార్మిక పక్షపాతి సంస్థగా నిలిచిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కాలరీస్, ఏపీఎస్ఆర్టీసీ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, షిప్ యార్డ్స్ తదితర సంస్థలలో గుర్తింపు సంఘంగా ఘన విజయం సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశారని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించి దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. అనేక రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ప్రైవేట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల వెంకటనరసింహారావు, ఏఐటియుసి పట్టణాధ్యక్షుడు పి.శేషు, పి.రంగారావు, బాపనయ్య, గిరి, అర్జునరావు, సిహెచ్ సత్యనారయణ,తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పెంచిన విద్యుత్తు టారిఫ్ చార్జిలు తగ్గించాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య




**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** సామాన్యుడిపై విద్యుత్తు టారిఫ్ చార్జిల పేరుతో మళ్ళి ప్రభుత్వం పెను భారం మెపుతుందని పెంచిన విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కర్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో గుడివాడ నియెజవర్గ కర్యదర్శి గూడపాటి ప్రకాష్బాబు అధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏమిధంగా ప్రజలను మోసం చేసిందో అదే విధంగా నేటి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తక్షణమే పెంచిన విద్యుద్ టారిఫ్ చార్జిలను ఉప సహరించుకోవలని లేని పక్షంలో ప్రజల పక్షణ సిపిఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ సహకయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల వెంకటనరసింహారావు, ఏఐటియుసి పట్టణాధ్యక్షుడు పి.శేషు, పి.రంగారావు, బాపనయ్య, గిరి, అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు లో ఆటో ఢీ కొని వృద్దురాలు మృతి



**జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆటో ఢీ కొట్టిన ఘటనలో ఒక వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొడ్డు మేరిమ్మ(55) తన కూతురు పిడతల బాలమ్మ,కోడలు బొడ్డు శాంతి కుమారి తో కలిసి పొలం లోకి వెళ్లి తిరిగి ఇంటికి ముగ్గురు కాలి నడకన వస్తుండగా బొడ్డు మేరిమ్మ ను ఆటో (AP39 UC 2283) ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన మేరిమ్మ ను ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు పోలీసు లు వెల్లడించారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# బండారు ఆధ్వర్యంలో ఘనంగా గంటా నాని, పిలక సత్య పుట్టినరోజు వేడుకలు



**కాకినాడ రూరల్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కరప మండలంలో పెనుగుదురు గ్రామంలో కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి ఆధ్వర్యంలో పెనుగుదురు గ్రామ అధ్యక్షులు గంటా నానిబాబు, పిలక సత్య ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ పటిష్టకు వారి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం బండారు మురళి మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం పంతం నానాజీ విజయం కోసం వారు చేసిన కృషి మరువలేనిదని అన్నారు.వారు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముద్రగడ రమేష్,వీరంరెడ్డి ముత్యాలరావు,గుణ్ణం ఉదయ్ శంకర్, మీసాల రాంబాబు పలువురు గ్రామ అధ్యక్షులు అబ్బిరెడ్డి శివ,బండారు సాయి,వేంపల వెంకటరమణ, అనుపోజు నాని , కలవల దుర్గా ప్రసాద్, వెలుగుబంటి వీర రాజేష్, సలాది తారక్ రామ్, బండారు బాబీ , జనసేన నాయకులు, వీర మహిళాలు అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేలేరు లో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ప్రారంభించిన వేములపల్లి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో సందర్భంగా ఆనాడు ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా సూపర్–6 పథకాలను అమలు చేస్తామని తెలియజేశారు. అందులో భాగంగా పెన్షన్ల పంపిణీ, అన్నా క్యాంటీన్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, స్కిల్ సెంటర్లు, భూ సంరక్షణ చట్టాన్ని రద్దు వంటి కార్యక్రమాలు అమలు చేశారు. దీపం పథకాన్ని దీపావళి రోజున ప్రారంభిస్తామని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తెలియజేసినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, వేలేరు గ్రామంలో శుక్రవారం ఉచిత సిలిండర్ల పంపిణీ రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.

# అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత విజయభాస్కర్ను సత్కరించిన పోస్టల్ శాఖ




**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత బొప్పన వెంకట విజయభాస్కర్ని పోస్టల్ డిపార్ట్మెంట్ అద్వర్యంలో విద్యాలయ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పోస్టల్ సూపర్డెంట్ చల్లా అప్పారావు విద్యాలయ భాస్కర్ని దుశ్శలువాతో సత్కరించి అయోధ్య రాముని స్టాంపు జ్ఞాపికను అందజేశారు. ఈ సంద్భంగా చల్లా అప్పారావు మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విద్యాలయ నిర్వహించడంలో సహాయ సహకారాలు అందించడంలో విద్యాలయ స్కూల్ మానేజ్మెంట్ ముందంజలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, గోళ్ల ప్రసాద్, పోస్టల్ సిబ్బంది, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


IN THE COURT OF THE
VII ADDL. SENIOR CIVIL JUDGE
AT VIJAYAWADA
E.P. No. 114 /2023
IN
O.S. No. 65/2018

Between :-
Shankarappa ... DHR
AND
1. M/s. Agri Gold Farm Estates India Ltd., Rep. by M/s. Agrigold Constructions Pvt. Ltd., Rep. by its Managing Director, Venkata Rama Rao Avas, Rep. by its Authorized Deputy Administrative Manager And Signatories P. Bala Subrahmanyam.
2. Venkata Rama Rao Avas, Managing Director, M/s. Agrigold Farm Estates India Limited., Rep. by M/s. Agrigold Constructions Pvt. Ltd. Old Revenur Colony, Labbipet, M.G. Road, Vijayawada - 10.
... JDR's

పై నెంబరు వారంటు అమలు పిటీషన్ నందు JDR-2కు ORDER -21 Rule 22 Notice నిమిత్తం వాయిదా ది. 07-11-2024వ తేదీకి ఉండి ఉన్నది. కావున సదరు JDR-2 పైన ఉదహరించిన శ్రీ కోర్టు నందు ఉదయం గం. 10-30 నిమిషములకు హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

A. Simhachalam
Advocate for DHR
Vijayawada.
01-11-2024


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188